



# విజయభాను







విశాఖపట్నం, మంగళవారం 17-10-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 34 పేజీలు : 8 వెల : 1 రూపాయి


### ఐఎన్ఎస్ కిల్తన్..

## నేవీలోకి మరో దేశీ యుద్ధనౌక

- ఈస్టర్న్ నావల్ కమాండ్‌కు అప్పగింత
- నావల్‌డాక్‌యార్డ్‌లో రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్

విశాఖపట్నం : దేశీయంగా తయారుచేసిన మరో యుద్ధనౌక ఐఎన్ఎస్ కిల్తన్ భారత నౌకాదళంలోకి చేరింది. సోమవారం విశాఖపట్నంలోని





నావల్ డాక్‌యార్డ్‌లో రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ యుద్ధనౌకను ప్రారంభించారు. ఇది దేశీయంగా తయారైన అధునాతన యాంటి సబ్‌మెరైన్ వార్‌ఫేర్ స్టెల్త్ కొర్వెట్టి. కోల్‌కతా క్లాస్‌కు చెందిన కిల్తన్‌ను సోమవారం ఈస్టర్న్ నావల్ కమాండ్‌కు అప్పగించారు. ఈ కార్యక్రమంలో నేవీ చీఫ్ అడ్మిరల్ సునీల్ లంబ, ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్


తరువాయి 2లో

### నగరవాసులకు

## తీరనున్న ట్రాఫిక్ వెతలు

- రూ. 113 కోట్లతో ఎన్ఎడి ఫ్లైఓవర్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న సీఎం బాబు
- రూ. 10 కోట్లతో నిర్మించిన టి.యు.142 ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియంకు శంకుస్థాపన
- విమానాశ్రయం ఆవరణలో నిర్మించిన వివిఐపి లాంజ్ ప్రారంభోత్సవం
- సాగరతీరంలో మూగ, బధిర, అంధ, అనాధ బాలలతో ఆనంద దీపావళి
- నగరంలో 4 గంటల పర్యటనలో 4 కార్యక్రమాలకు హాజరవుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి





విశాఖపట్నం : నగర ప్రజలు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యకు చరమ గీతం పాడే సమయం ఆసన్నమైంది. విశాఖ నగరానికి ప్రముఖ ద్వారమైన ఎన్ఏడి జంక్షన్‌లో రోటరీ మోడ్ సపరేట్ తరహాలో ఫ్లై ఓవర్ నిర్మాణంతో నగర వాసుల ట్రాఫిక్ వెతలు తీరనున్నాయి. రూ. 113 కోట్ల అంచనా వ్యయంతో రెండేళ్ల కాల వ్యవధిలో ఎన్ఎడి ఫ్లై ఓవర్ నిర్మించేందుకు మంగళవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్ట నున్నారు. ముందుగా రోటరీ మోడ్ సపరేటర్ తరహాలో ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని

తరువాయి 2లో

## 'వికాస్‌వాద్...వంశవాద్' మధ్యే పోరు..

అహ్మదాబాద్: అభివృద్ధివాదం (వికాస్‌వాద్), వారసత్వ రాజకీయాలు (వంశవాద్) మధ్య జరిగే పోరుగా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలను ప్రధాని మోదీ అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రస్తుత పరిస్థితికి ఆశావాదం లోపించడం, నిరాశావాదాన్ని ఆశ్రయించడమే కారణమని విమర్శించారు. 2017 ఎన్నికల్లో అభివృద్ధి ఎజెండాతో పోటీలో నిలవాలని కాంగ్రెస్‌ను ఆయన సవాలు చేశారు. 'గుజరాత్ గౌరవ్ యాత్ర' ముగింపు సందర్భంగా గాంధీనగర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రధానంగా కాంగ్రెస్, నెహ్రూ-గాంధీ ఫ్యామిలీపై మోదీ విమర్శలు గుప్పించారు.

గుజరాత్, గుజరాతీలంటే కాంగ్రెస్‌కు ఎప్పుడూ పడదని, సర్దార్ పటేల్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎలా వ్యవహరించిందో చరిత్రే చెబుతుందని మోదీ విమర్శించారు. నెహ్రూ విజన్ విషయంలో కాంగ్రెస్ కంటే తాము చేసిందే ఎక్కువని అన్నారు. దేశానికి పలువురు



నేతలను అందించిన ఆ పార్టీ (కాంగ్రెస్) ఇప్పుడు అబద్ధాలు ప్రచారం చేయడమే పనిగా పెట్టుకుందని, నిరాశావాద వాతావరణాన్ని సృష్టిస్తోందని ప్రధాని ఆరోపించారు. మతతత్వవాదం, కులతత్వం,

తరువాయి 2లో

## మృత్యు బండ



వార్త 2వ పేజీలో

## జనగర్జనలో బీసీ డిక్లరేషన్

### వైకాపా బీసీ ముఖ్యనేతల భేటీ

విజయవాడ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలను ఓటు బ్యాంక్‌గానే చూస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా సీఎం అమలు చేయలేదన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన బందర్‌రోడ్ లోని వైఎస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం బీసీ

తరువాయి 2లో



### 'మీకోసం' దరఖాస్తుల పరిష్కారం

## అధికారుల ప్రాథమిక బాధ్యత



విశాఖపట్నం: మీకోసం దరఖాస్తుల పరిష్కారం సంబం ధిత శాఖల అధికారుల ప్రాథమిక బాధ్యత అని జాయింట్ కలెక్టర్ సృజన తెలిపారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఆమె మీకోసం దరఖాస్తుల పరిష్కార వేదికను జిల్లా అధికారులతో మీక్షించారు. దరఖాస్తుల పరిష్కారం విష యంలో ప్రభుత్వం ఖచ్చితంగా ఉందని, ప్రతీ రోజూ అమరావతి నుండి జరిగే టెలికాన్ఫరెన్స్‌లో దరఖాస్తుల పరిష్కారం ప్రధానాంశంగా సమాధానం అడుగుతున్నారన్నారు. జిల్లా స్థాయి శాఖాధిపతులు దరఖాస్తుల పరిష్కారం విషయంలో పూర్తి బాధ్యత వహించాలన్నారు. దరఖాస్తులు పరిష్కారం చేయని శాఖాధిపతులు భవిష్యత్తులో ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. ప్రతీ సోమవారం జరిగే డయల్ యువర్ కలెక్టర్, మీ కోసం కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. వేరే సాకులు చెప్పి తప్పించుకోవడం సరికాదన్నారు. నేడు హాజరు కాని రోడ్లు భవనాలు, ట్రెజరీ శాఖాధిపతులను

తరువాయి 2లో

### కాలసర్పదోష, చతుగ్రహ కూటమి దోష నివారణకు

## అతిరుద్రం, లక్షచండీయాగం

- కులమతాలకతీతంగా పూర్ణాహుతి
- యాగంలో పాల్గొన్న వేదపండితులు
- ఎంపీ సుబ్బరామిరెడ్డి అందించిన సహకారం మరువలేనిది
- శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి



విశాఖ సిటీః నాసా వారు, జ్యోతిష్యులు చెప్తున్నట్లు వచ్చే సంవత్సరం కాలసర్పదోషం, చతుగ్రహ కూటమి ఉండడం వలన భూకంపాలు, వరదలు, ఉపద్రవాలు వచ్చే అవకాశముందని, వాటినుంచి నివారణ కొరకు, ప్రజలు నిత్యం సుఖశాంతులతో ఆనందమయ జీవితం గడపాలని శారదాఅమ్మవారిని, ఆ పరమేశ్వరుని ప్రార్థిస్తూ షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి సమక్షమున ఉత్తర పీఠాధిపతి బాలస్వామి ఆధ్వర్యంలో చినముషిడివాడ, విశాఖపట్నం విశాఖ శ్రీ శారదాపీఠ ప్రాంగణంలో అతిరుద్రం, లక్షచండీయాగం నిర్వహిస్తున్నట్లు స్వామి పేర్కొన్నారు. ఈ యాగం స్థానిక శారదా పీఠంలో గత 11 సంవత్సరాలుగా నిరాటంకంగా కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు విశాఖ యంపీ డాక్టర్ సుబ్బరామిరెడ్డి సహాయ సహకారాలు అందించడం, వారి సౌజన్యంతో గత 5 రోజులుగా నిర్వహిస్తున్న అతిరుద్ర, లక్ష చండీయాగములు సోమవారం పూర్ణాహుతి సమర్పణతో ఘనంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మహాస్వామి అనుగ్రహ భాషణం చేస్తూ 12వ తారీఖు నుండి అశేష భక్తజనం మధ్య ఈ యాగం అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ యాగ నిర్వహణకు నాలుగు వందల మంది ఋత్విక్కులచే పూర్ణాహుతి

తరువాయి 2లో

## ప్రజాధనంతో ఎమ్మెల్యేలకు బంగారు బిస్కెట్లు!

న్యూఢిల్లీః ప్రజాధనంతో పండగ చేసుకోవడానికి సందర్భాలను వెతుకుతూ ఉన్నట్టున్నారు ప్రజాప్రతినిధులు. ఇప్పటికే దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలు వివిధ సందర్భాల్లో ఖరీదైన గిఫ్టులు అందుకుంటున్నారు. ఐఫోన్లు, ఐ పాడ్‌లు గట్రా తీసుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన సందర్భాల్లోనో, మరో సమయంలోనో.. ఏదోలా వీరి కానుకలకు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో కర్ణాటక రాజకీయ నేతలు మరో అడుగు ముందుకు వేశారు. ఒక్కో ఎమ్మెల్యేకు ఒక్కో బంగారు బిస్కెట్.. అనే కార్యక్రమాన్ని చేపట్టాలని కర్ణాటక శాసనసభ స్పీకర్ ప్రతిపాదించారు. ఈ వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారుతోంది.

కర్ణాటక అసెంబ్లీ భవనం అరవై

తరువాయి 2లో






## టేకిట్ ఈజీ



ఎందుకైనా మంచిది... ఇది తీసుకెళ్ళండి..మనది అసలే లోతట్టు ప్రాంతం !!

### గీతం ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు అవార్డులు

గీతం విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్-ఎస్) విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఎన్ఎస్ఎస్ వలంటీర్లుగా అవార్డులు లభించాయి. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఇంజనీరింగ్ అభ్యసిస్తున్న నాలుగవ సంవత్సరం విద్యార్థులు ఎ.స్ఫూర్తి, కె.వశిష్ట ఇటీవల వెంకటేశ్వర యూనివర్సిటీలో జరిగిన రాష్ట్ర స్థాయి ఎన్ఎస్ఎస్ ఉత్సవాలలో ఈ అవార్డులను స్వీకరించారు. రాష్ట్రం నుంచి ఈ అవార్డు అందుకున్న విద్యార్థులలో గీతం విశ్వవిద్యాలయం విద్యార్థులు మాత్రమే ఉండటం విశేషమని ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్

తరువాయి 2లో




మొదటి పేజీ తరువాయి

# మృత్యు బండ

- బెంగళూరులో విషాదం
- సిలిండర్ పేలి ఆరుగురి మృతి
- పేలుడుధాటికి నాలుగు ఇళ్లు పాక్షికంగా ధ్వంసం
- శిథిలాల కింద క్షతగాత్రులకోసం వెతుకులాట
- మృతులకు రూ. 5 లక్షలు, క్షతగాత్రులకు 50 వేలు
- ఘటనాస్థలిని సందర్శించిన హోంమంత్రి



బెంగళూరు: బెంగళూరులో సోమవారం ఉదయం విషాదం చోటుచేసుకుంది. స్థానిక ఇజిపుర ప్రాంతంలోని ఓ భవనంలో సిలిండర్ పేలి ఆరుగురు వ్యక్తులు మృతి చెందారు. ఈ ఘటనలో భవనంతో పాటు నాలుగు ఇళ్లు పాక్షికంగా కూలిపోయాయి. వీటి శిథిలాల కింద పలువురు చిక్కుకుపోయినట్లు భావిస్తున్నారు. బాధితులను రక్షించేందుకు సహాయక చర్యలు చేపడుతున్నారు.



### ఘటనాస్థలిని సందర్శించిన హోంమంత్రి

ఘటనాస్థలిని కర్ణాటక హోంమంత్రి సందర్శించారు. భవనంలోని మొదటి, రెండు అంతస్తుల్లో ఖాళీ సిలిండర్లు ఉన్నాయని కాబట్టి భవనం పేలుడువల్ల కూలిపోయింది అనడానికి ఆధారాల్లేవని ఆయన పేర్కొన్నారు. చనిపోయిన వారికి పరిహారంగా రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.50,000 అందేలా చూస్తామని అన్నారు.

ఈ ఘటనలో చనిపోయిన దంపతుల కుమార్తెను దత్తత తీసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆ చిన్నారికి కావాల్సినవన్నీ ప్రభుత్వమే దగ్గరుండి చూసుకుంటుందని పేర్కొన్నారు.

### 'మీకోసం' దరఖాస్తుల పరిష్కారం అధికారుల ప్రాథమిక బాధ్యత

స్వయంగా వచ్చి కలవమని ఆయా శాఖల ఉపశాఖాధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారం వారం లోపుల పరిష్కరించాలన్నారు. వచ్చే వారం మరలా సమీక్షిస్తానన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కాలసర్పదోష, చతుగ్రహ కూటమి దోష నివారణకు అతిరుద్రం, లక్షచండీయాగం



నిర్వహించబడిందన్నారు. ఈ యాగం తలపెట్టడమంటే ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి నిర్వహించడం జరుగుతుందని కానీ, ఇందుకు విశాఖ యంపీ డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి అత్యంత అభిమానంతో సహాయ సహకారాలందించడంబట్టి నిర్విఘ్నంగా నిర్వహించడం జరిగిందన్నారు. రానున్న సంవత్సరాలలో ఎటువంటి ఉపద్రవాలు, ఉపఘాతాలు రాకుండా ఉండాలని ఆ పరమేశ్వరుని, అమ్మవారిని సదా కోరుకుంటూ సమాజం ప్రజలు సుఖసంతోషాలతో వర్థిల్లాలని కోరుకుంటున్నామన్నారు. పూర్ణాహుతి కార్యక్రమంలో సుబ్బరామిరెడ్డి, వారి మనుమలు రాజీవ్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, కాంగ్రెస్ మాజీ విప్ ద్రోణంరాజు శ్రీనివాస్ మరియు శారదాపీఠ ధర్మాధికారి కామేశ్వర శర్మ, పీఠ ప్రధాన పురోహితులు కృష్ణ శర్మ తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గీతం ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు అవార్డులు

ప్రొఫెసర్ స్వామి తెలిపారు. విద్యార్థులు చేసిన సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించిందని తెలిపారు. గీతం విశ్వవిద్యాలయంలో అత్యధికంగా 16 ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఉన్నాయని ప్రస్తుతం విద్యార్థులకు లభించిన పురస్కారం ఇతర ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు ప్రోత్సాహం కాగలదని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ స్వామి, విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం లు అభినందించారు.

## ఎన్టీఆర్ వైద్య సేవ పేదల ఆరోగ్యానికి సంజీవిని



### - ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం : ఎన్టీఆర్ వైద్యసేవ పేదల ఆరోగ్యానికి సంజీవినీగా మారిందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి సహాయనిధితో వైద్యం మరియు మందుల ఖర్చులు అందిస్తున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క పేద కుటుంబం వైద్యానికి ఇబ్బందిపడకూడదని ఎన్టీఆర్ వైద్య సేవ, ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 1750 కోట్లు ఖర్చు చేస్తున్నాట్లు తెలిపారు. 15వ వార్డు శ్రీనగర్‌కు చెందిన షావుకారు జ్యోత్స్నకు గుండె ఆపరేషన్‌కు రూ. 2 లక్షలు, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న 24వ వార్డుకు చెందిన గంపా గౌరీకి చికిత్స నిమిత్తం రూ. 30870లు, నోటి కాన్సర్‌తో బాధపడుతున్న 21వ వార్డుకు చెందని చింతపల్లి రాముకు రూ. 25 వేలు, డెంగ్యూవ్యాధితో బాధపడుతున్న 26వ వార్డుకుచెందిన పడాల వెంకట సూర్యనారాయణకు రూ. 20 వేల విలువగల చెక్కులను అందచేశారు. మరో 18 మంది ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్కులు మంజూరుచేయించామని త్వరలో వారికి అందిస్తామన్నారు. పేద కుటుంబాలు వైద్యం, వైద్య ఖర్చులకు కలత చెందవద్దని ఆదుకుంటామనీ హామీ ఇచ్చారు.

## హెల్మెట్లు అందజేయడం ద్వారా వితరణ చూపిన "గుణ్ణం"

ఆలమూరు : మండల పరిధి గుమ్మిలేరు గ్రామానికి చెందిన జిల్లా పశుపోషక సంఘం మాజీ డైరెక్టర్, వైయస్సార్‌సిపి సీనియర్ నాయకులు గుణ్ణం రాంబాబు ఆ గ్రామానికి చెందిన 15మంది ద్విచక్ర వాహనదారులు అయిన యువకులకు హెల్మెట్లను అందజేసి తన వితరణ చాటుకున్నారు. ఈ సందర్భంగా దాత రాంబాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు తన వంతు సహకారంగా ఈ హెల్మెట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. యువకులు పరిమితివేగంతో ప్రయాణం చేయాలని దీనివలన నష్ట తీవ్రత తగ్గుతుందని సూచించారు. కార్యక్రమంలో తోరాటి స్వామి, రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జెడిపెటలో నూతన పంచాయితీ భవననిర్మాణం పనులు

మాడుగుల: మండలంలోని జమ్మెది పేట గ్రామంలో నూతన పంచాయితీ భవన నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. ఎన్ఆర్ఈజిఎస్ పథకం అనుబందంగా సుమారు 13 లక్షలతో ఈభవన నిర్మాణ పనులను చేస్తున్నామని సర్పంచ్ రాజబాబు తెలిపారు. మరో రెండు నెల్లలో పంచాయితీ భవన నిర్మాన పనులు పూర్తి అవుతాయన్నారు.

## రక్త ప్రదాత అవార్డు ప్రధానోత్సవం

రావులపాలెం : ఈనెల 17 మంగళవారం జాతీయ రక్తదాన దినోత్సవ పక్షోత్సవాల ముగింపు కార్యక్రమం, ప్రపంచ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భముగా అనూస్ సంస్థ ద్వితీయ వార్షికోత్సవం పురస్కరించుకొని భారత్ టాలెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్త ప్రదాత అవార్డు ప్రధానోత్సవాన్ని చేయనున్నట్లు సంస్థ అధ్యక్షులు చింతా మోహన కృష్ణ తెలిపారు. ఈ సందర్భముగా ప్రముఖ కార్టూనిస్టులు రాము, ప్రసాద్, వెంకట కృష్ణలచే కార్టూన్ ప్రదర్శన, రక్తదానం, అవయవదానంపై షార్ట్‌ఫిల్మ్ ప్రదర్శనలు రావులపాలెం వాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య సంఘ భవనం నందు జరుగునని ఆయన తెలిపారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో 10 నుండి 130 సార్లు రక్తదానం చేసిన వార్కి రక్తం సేకరించిన సంస్థలకు భారత్ రక్త ప్రదాత అవార్డులతో సత్కరించనున్నట్లు ఆయన తెలిపారు.

## అభివృద్ధిని చూసి యువత టిడిపివైపు మొగ్గు

### నియోజక వర్గ ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావు

రావులపాలెం : మండల పరిధి ఊబలంకలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నియోజక వర్గ ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావు నిర్వహించారు. ఈ సందర్భముగా బండారు సత్యానందరావు పాదయాత్ర చేస్తూ ప్రతి ఇంటికి తిరుగుతూ అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా స్వీకరించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామానికి చెందిన సుమారు 100 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని బండారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమగోదావరి జిల్లా మాజీ జెడ్‌పిచైర్మన్ కొక్కిరగడ్డ జయరాజు, రాష్ట్ర హస్తకళల కార్పోరేషన్ చైర్మన్ పాలి ప్రసాద్‌లు పాల్గొని వారు మట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడినా చంద్రబాబు తన అనుభవంతో రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి వాటిని కార్యాచరణలో పెట్టారని వారు తెలిపారు. ఎక్కడకు వెళ్ళినా ప్రజలు తెలుగుదేశం పాలనపై సంతృప్తి చెందుతున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, పెచ్చెట్టి చిన్నారావు, చిలువూరి సత్యనారాయణరాజు, మేడపాటి గంగిరెడ్డి, చింతా భాస్కరరెడ్డి, మల్లిడి చిట్టిరెడ్డి, మేడపాటి కాసురెడ్డి, సురేశ్వరరెడ్డి, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనగర్జనలో బీసీ డిక్లరేషన్

ఎండగట్టాలి. బీసీల పట్ల ప్రభుత్వం చూపుతున్న వివక్షను ప్రతి ఒక్కరికీ వివరించాలి. బడుగు, బలహీన వర్గాల ప్రజలందరినీ ఒక్క తాటిపైకి తీసుకురావాలి. నేను పాదయాత్ర చేస్తున్న ఆరు నెలల్లో బీసీ నేతలు గ్రామాలకు వెళ్లి అన్యాయాలను ప్రజలకు వివరించాలి. పాదయాత్ర తర్వాత బీసీ జనగర్జన ఏర్పాటు చేసి బీసీ డిక్లరేషన్ ప్రకటిద్దాం. ప్రతి కులానికి న్యాయం జరిగేలా బీసీ డిక్లరేషన్ ఉంటుంది. ప్రతి పేదవాడికి వైఎస్ఆర్ పాలనను గుర్తు చేయాలి. అన్న వస్తున్నాడు.. రాజన్న రాజ్యం వస్తుందని చెప్పండి. అని సూచించారు.

విజయవాడలో పార్టీ రాష్ట్ర కార్యాలయం ఏర్పాటయ్యాక తొలిసారిగా విస్తృతస్థాయిలో జరుగుతున్న ఈ సమావేశానికి 13 జిల్లాల నుంచి పార్టీకి చెందిన బీసీ ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తుతం రాష్ట్రంలోని బీసీల స్థితిగతులు, వారి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందో అనే దానిపై వైఎస్ జగన్ నేతలందరి అభిప్రాయాలు, సూచనలను తీసుకుంటున్నారు.

ఆయా జిల్లాల్లో స్థానికంగా నెలకొన్న ప్రత్యేక పరిస్థితులు, బీసీల విషయంలో పాలకవర్గం వ్యవహరిస్తున్న తీరు, ఇలా అనేక అంశాలపై కూలంకుషంగా చర్చిస్తున్నట్లు సమాచారం. సమావేశంలో నేతలు వ్యక్తపరిచే అభిప్రాయాలు, క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులు, వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక తీసుకోవాల్సిన చర్యలు వంటి వాటిని క్రోడీకరిస్తారు. ఆ తర్వాత ఉన్నత స్థాయిలో మరిన్ని దఫాలు సంప్రదింపులు జరిపి.. సమగ్రంగా రూపకల్పన చేశాక తగిన సమయంలో పార్టీ తరఫున బీసీ డిక్లరేషన్‌ను చేస్తారు.

## ఐఎన్ఎస్ కిల్తన్.. నేవీలోకి మరో దేశీ యుద్ధనౌక

ఆఫ్ ఈస్టర్న్ నావల్ కమాండ్ హెచ్.ఎస్.బిష్త్‌తో పాటు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

**ఐఎన్ఎస్ కిల్తన్ ప్రత్యేకతలు:**

1. రూ.7,800 కోట్లతో నాలుగు యాంటి సబ్‌మెరైన్ యుద్ధనౌకల (ఏఎస్‌డబ్ల్యూ కొర్వెట్టీల) తయారీకి ప్రాజెక్ట్ 28ని భారత్ చేపట్టింది. ఈ ప్రాజెక్టులో భాగంగా దేశీయంగా తయారుచేసిన మూడో యుద్ధనౌక ఇది. ఇప్పటికే ఐఎన్ఎస్ కమోర్తా, ఐఎన్ఎస్ కద్మట్ నేవీలో చేరాయి. 2. ప్రాజెక్ట్ 28 కాంట్రాక్ట్‌ను కోల్‌కతాకు చెందిన గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జిఆర్ఎస్‌ఇ) సంస్థ జూన్ 2012లో దక్కించుకుంది. ఈ యుద్ధనౌకల డిజైన్ బాధ్యతను నౌకాదళానికి చెందిన డైరెక్టరేట్ ఆఫ్ నావల్ డిజైన్ తీసుకుంది. 3. అత్యంత దృఢమైన కార్బన్, ఫైబర్ మిశ్రమ లోహంతో తయారుచేసిన తొలి యుద్ధనౌక ఇది. స్వీడన్ నుంచి ఈ మిశ్రమ లోహాన్ని దిగుమతి చేసుకున్నారు. దీని వల్ల నౌక చాలా దృఢంగా, తేలికగా ఉండటమే కాకుండా మెయింటనెన్స్ ఖర్చు కూడా చాలా తక్కువ. గత కొర్వెట్టీలు కమోర్తా, కద్మట్‌లతో పోలిస్తే ఐఎన్ఎస్ కిల్తన్ బరువు 100 టన్నులు తక్కువ. 4. అలాగే ప్రధానమైన ఆయుధాలు, సెన్సార్లతో సముద్రంలో ట్రయల్స్ వేసిన తొలి ప్రధాన యుద్ధనౌక కూడా ఐఎన్ఎస్ కిల్తన్ కావడం విశేషం. ఇండియన్ నేవీకి అప్పగించడానికి ముందు పైలట్ ప్రాజెక్టులో భాగంగా దీనికి ట్రయల్ రన్స్ నిర్వహించారు. ఇప్పుడు ఇది వినియోగానికి సిద్ధంగా ఉంది. 5. ఐఎన్ఎస్ కిల్తన్ పొడవు 109 మీటర్లు, పుంజం (బీమ్) 14 మీటర్లు. దీనిలో మొత్తం నాలుగు డీజిల్ ఇంజన్లను అమర్చారు. దీని అత్యధిక వేగం గంటకు 25 నాటికన్ మైళ్లు. దీనిలో 13 మంది అధికారులు, 178 మంది సైలర్లు ప్రయాణిస్తారు. 6. ఐఎన్ఎస్ కిల్తన్‌లో హెవీవెయిట్ టోర్పెడోలు, ఏఎస్‌డబ్ల్యూ రాకెట్స్, 76 ఎంఎం కాలిబర్ మీడియం రేంజ్ గన్, టూ మల్టీబ్యారెల్ 30 ఎంఎం గన్స్ వంటి ఆయుధాలు ఉంటాయి. 7. లక్షద్వీప్, మినికోయ్ ద్వీపాల్లో ఉన్న ఒక చిన్న ఐల్యాండ్ పేరును ఈ యుద్ధనౌకకు పెట్టారు.

## 'వికాస్‌వాద్...వంశవాద్' మధ్యే పోరు..

ప్రజలను తప్పుదారి పట్టించడమే ప్రధాన అస్త్రాలుగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బరిలోకి దిగుతోందని అన్నారు. 'వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) నిర్ణయాల్లో కాంగ్రెస్ పార్టీ సమాన భాగస్వామిగా ఉందనే విషయాన్ని నా మిత్రులకు చెప్పదలచుకున్నాను. జీఎస్‌టీపై వారు తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదు' అని కాంగ్రెస్ తీరును మోదీ ఎండగట్టారు.

రాజకీయాలను దిగజార్చిన కాంగ్రెస్

రాజకీయాలను దిగజార్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అభివృద్ధి ప్రాతిపదికగా ఎన్నికల్లో కాంగ్రెస్ పోరాటం చేస్తుందని తాను ఆశించినప్పటికీ, మతతత్వ, విభజన రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తోందంటూ ఎద్దేవా చేశారు. 'గుజరాత్ గౌరవ్ యాత్ర' ముగింపు సందర్భంగా గాంధీనగర్‌లో సోమవారం నిర్వహించిన గుజరాత్ మహాసమ్మేళన్‌లో మోదీ ప్రసంగించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ, మాజీ సీఎం ఆనందిబెన్ పటేల్ తదితర ప్రముఖులు ఈ బహిరంగ సభలో పాల్గొన్నారు. గుజరాత్ పట్ల కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సవతితల్లి ప్రేమే చూపించిందని, దేశానికి సేవలందించిన హీరోలను అవమానించిందని, ప్రజాసేవకు ఎప్పుడూ ఆ పార్టీ గౌరవం ఇవ్వలేదని ఆరోపించారు. దేశసేవకు కట్టుబడిన పార్టీ బీజేపీ మాత్రమేనని మోదీ స్పష్టం చేశారు.

## నగరవాసులకు తీరనున్న ట్రాఫిక్ వెతలు

విజయ్ నిర్మాణ్ కంపెనీకి ప్రభుత్వం అప్పగించింది. ఈ వంతెనపైనుండి మెట్రో రైలు కూడా వెళ్ళే విధంగా రెండంచెల విధానంలో దీనిని నిర్మించనున్నారు.

***యుద్ధ విమాన మ్యూజియంకు శంకుస్థాపన..***

నిశాఖ నగరానికే తలమానికంగా రూ. 10 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తున్న టియు 142 యుద్ధ విమాన మ్యూజియం ప్రాజెక్టుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయనున్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా సాగర తీరంలో సబ్‌మెరైన్ మ్యూజియం సరసన యుద్ధ విమాన మ్యూజియాన్ని విశాఖ నగరంలో ఏర్పాటు చేయడం గమనార్హం. ఈ మ్యూజియం నిర్మాణ పనులు పూర్తయిన తరువాత దీని ప్రారంభోత్సవానికి భారతదేశ రాష్ట్రపతి హాజరయ్యే అవకాశాలున్నాయి.

***విమానాశ్రయంలో వివిఐపి లాంజ్ ప్రారంభం..***

వివిఐపిలు విమానాశ్రయం ఆవరణలోనే స్వల్ప విరామం తీసుకునేందుకు, అత్యవసర సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా రూ. 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన వివిఐపి లాంజ్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. ఈ లాంజ్‌కు ప్రభుత్వం వెయ్యి చదరపు గజాల స్థలాన్ని కేటాయించగా, సుమారు 4 వేల 200 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాలో ఈ లాంజ్‌ను నిర్మించారు. ఇందులో ఒక సమావేశపు హాలు, ముఖ్యమంత్రి చాంబర్, యాంటీ రూమ్, పాంట్రీ, టాయిలెట్స్ తదితర విభాగాలు నిర్మించారు. ఈ లాంజ్‌లో సమావేశాల వల్ల నేవీ సిబ్బందితో ఇబ్బందులు ఉండవు కనుక మార్గం సుగమమైనట్లే.

***అనాథ బాలలతో ఆనంద దీపావళి..***

మూగ, బధిర, అంధ, అనాథ బలలు సైతం దీపావళి పండుగను ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని లక్ష్యంతో రాష్ట్ర పండుగగా ఆనందదీపావళిని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పండగను బీచ్ రోడ్‌లో సాయంత్రం 6.15 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా స్టార్ హోటళ్లు, ప్రముఖ షాపింగ్ మాల్స్ వారి స్టాళ్లను పాండురంగాపురం బీచ్‌లో ఏర్పాటు చేయనున్నారు. ఇందులో 50 శాతం రాయితీపై వస్తువులను ప్రజలకు అందజేయనున్నారు. ఈ ఆనంద దీపావళి వేడుకలను పురస్కరించుకుని బీచ్ రోడ్డుతోపాటు నగరంలోని పలు కూడళ్లను రంగు రంగుల దీపాలతో అలంకరించారు.

## ప్రజాధనంతో ఎమ్మెల్యేలకు బంగారు బిస్కెట్లు!

సంవత్సరాలను పూర్తి చేసుకున్న నేపథ్యంలో ప్రస్తుత శాసనసభ సభ్యులకు, శాసనమండలి సభ్యులకు తలా ఒక బంగారు బిస్కెట్ ఇవ్వాలని స్పీకర్ కొలివాడ ప్రతిపాదించారు. మొత్తం మూడు వందల మంది ఎమ్మెల్యేలు-ఎమ్మెల్సీలకు ఈ బంగారు బిస్కెట్లు అందేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. దీనికి గానూ మూడు కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా. అదేమంటే.. అసెంబ్లీ భవనానికి అరవై సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యం అని అంటున్నారు. మరి ఆ భవనానికి, ప్రజాప్రతినిధులకు ఇలాంటి కానుకలు ఇవ్వడానికి సంబంధం ఏముంది? అనేది ప్రశ్న.

ఈ నేపథ్యంలో.. స్పీకర్ ప్రతిపాదన వివాదాస్పదంగా మారింది. అంత ఖర్చు చేసి ప్రజాప్రతినిధులకు కానుకలు ఎందుకు అనే ప్రశ్నలు ఉత్పన్నం కావడంతో సర్కారు ఆత్మరక్షణలో పడుతోంది. ఒకవైపు రైతులకు సంబంధించి, ప్రజలకు సంబంధించి బోలెడన్ని సమస్యలున్నాయి. వాటిని పరిష్కరించడానికి నిధుల లేమి అంటారు. అదే సమయంలో ఇలాంగి కానుకలు ఏమిటని సోషల్ మీడియాలో అనేక మంది కన్నడీగులు ప్రశ్నిస్తున్నారు.

దీంతో స్పీకర్ మళ్లీ వివరణ ఇచ్చుకున్నారు. అది కేవలం ప్రతిపాదన మాత్రమే అని, సీఎం ఆ వ్యవహారంపై నిర్ణయం తీసుకోలేదని, కానుకల పంపకం ఏమీ ఉండదు.. అని ఆయన వ్యాఖ్యానించారు.

## సమస్యల పరిస్కారానికే ఇంటింటికీ టిడిపి

### - ఎమ్ఎల్ఏ పంచకర్ల



అచ్యుతాపురం: ప్రజల సమస్యలు పరిస్కరించడానికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటింటికీ టిడిపి కార్యక్రమం చేపట్టారని యలమంచిలి ఎమ్ఎల్ఏ, టిడిపి జిల్లా రూరల్ అద్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. సోమవారం కొండకర్ల గ్రామంలో నిర్వహించిన ఇంటింటికీ టిడిపి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలను గుర్తించి పరిస్కరించటానికి కృషి చేస్తున్నామన్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. అనంతరం గ్రామంలో సర్వశిక్ష అభియాన్ నిధులు 6.50 లక్షలతో నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి చేకూరి శ్రీనివాసరాజు, వైస్ ఎమ్‌పిపి రాజాన రమేష్ కుమార్, జెడ్‌పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, ఎమ్‌పిటిసి గుడివాడ సుదాలత జయ్‌కుమార్, టిడిపి నాయకులు జనపరెడ్డి నరసింగరావు, లాలం నాగేశ్వర్రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగండి

- కలాం కలలను యువత సాకారం చేయాలి - వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు

ఆంధ్రా యూనివర్శిటీ : ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని, వాటిని సాధించే దిశగా యువత సాగాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఉదయం ఏయూ కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగంలో నిర్వహించిన అబ్దుల్ కలాం జయంతి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా కలాం చిత్రపటం వద్ద పుష్పాలు ఉంచి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారత పూర్వ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె అబ్దుల్ కలాం కన్నకలలను యువత సాకారం చేయాలన్నారు.


కలాం చిత్రపటానికి పుష్పాలు ఉంచి అంజలి ఘటిస్తున్న వీసీ నాగేశ్వర రావు తదితరులు

పేదరిక, గ్రామీణ నేపథ్యం, మాతృ భాషలో విద్య బోధన వంటివి ఉన్నతంగా ఎదగడానికి అవరోధాలు కావని కలాం తన జీవితంలో రుజువుచేసారన్నారు. ఆయన నిరంతరం యువతతో సంభాషించడానికి, వారిని కార్యోన్ముఖులను చేయడానికి ఉపకరిస్తుందన్నారు. ఆదర్శ జీవనాన్ని గడుపుతూ ఆయన మనందరికీ ఆదర్శనీయుడిగా నిలచారన్నారు. విభాగాధి పతి ఆచార్య కె.రామ మోహన రావు మాట్లాడుతూ తాను ఎంచు కున్న రంగంలో అద్వితీయ ప్రగతిని కలాం సాధించారన్నారు. విలువలు, మంచి లక్షణాలు, నిబద్దతలో ఆయన ప్రపంచానికే అదర్శంగా నిలచారన్నారు. సామాజిక స్పృహతో ఆయన అనేక ఆవిష్కరణలకు నాంది పలికారన్నారు. కాలనిర్వహణను ఆయన నుంచి నేర్చుకోవాలన్నారు. ఐఎన్ఎస్ కళింగ చీఫ్ మిసైల్ ఇంజనీర్ కెప్టెన్ ఎన్.గోపి నాథ్ మాట్లాడుతూ ప్రధానమంత్రికి సాంకేతిక సలహాదారునిగా పనిచేసిన కలాం అనేక వినూత్న ఆలోచనలతో దేశ అభివృద్ధికి బాటలు వేసారన్నారు. ప్రజల ప్రధానికి ఆయన ఖ్యాతి గాంచారన్నారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలుగా నిలచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఆకాశ దీపారాధన జరుపుకుందాం

## ప్రకృతి ధర్మాన్ని, పర్యావరణాన్ని కాపాడుకుందాం స్వాతి కృష్ణారెడ్డి




విశాఖపట్నం: పర్యావరణ కోసం తపనపడే ప్రతీ ఒక్కరూ ప్రకృతి ధర్మాన్ని నిలబెట్టేందుకు ఆకాశ దీపారాధన జరుపుకుందామని స్వాతి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మందుగుండా కాల్చడంద్వారా మనచుట్టూ ఉన్న సమాజాన్ని మరింత కాలుష్యానికి గురి చేయడమేనని అన్నారు. సోమవారం స్వాతి ప్రమోటర్స్ ఆద్వర్యంలో కాళీమాత గుడి ఎదురుగా సముద్ర తీర ప్రాంతంలో దీపావళి - ఆకాశ దీపారాధన నినాదంతో నిర్వహించిన ఆకాశ లాంతర్లు విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ ప్రేమికులు మేడపాటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 300 మందికి పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వాతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖ ప్రజలకిచ్చే ప్రోత్సాహం మరువలేనిదన్నారు. హుదుద్ తుఫాను సమయంలో పర్యావరణ పరిరక్షణకు తాను చాలా మొక్కలు నాటానని, చాలా మొక్కలకు ట్రీగార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వినాయక చవితికి మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేసి జలకాలుష్యాన్ని నివారించాలని ప్రజలకు హితబోధ చేసినట్లు తెలిపారు. అలాగే ఈ సంవత్సరం దీపావళికి వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం చేయకుండా ఆకాశ దీపారాధన పేరుతో లాంతర్లను విడిచిపెట్టాలని ప్రజలకు సూచించారు. ఎవరికి వారు సామాజిక బాధ్యతతో దీనిపై అవగాహన పెంచుకుని అతి ప్రమాదకరమైన మందుగుండను వాడరాదని తెలిపారు. ప్రజలందరూ సహకరిస్తే అదే ఆనంద దీపావళి అవుతుందని అన్నారు. స్వాతి ప్రమోటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిలో మమేకమవ్వడమే పండగలయొక్క ముఖ్యోద్దేశమని తెలిపారు. ధర్మ ప్రకారం పండగ జరుపుకుంటేనే అది ఆనంద దాయకమని ప్రకృతికి విరుద్ధంగా కాలుష్యకారకాలతో పండగ జరుపుకుంటే అది మానవ వికాసానికి కాకుండా మానవ వినాసనానికే అని ప్రజలకు సూచించారు. దాని ద్వారా వచ్చే వ్యాధులు అనేక ఇబ్బందులకు గురి చేస్తాయని గుర్తుచేశారు. అందుకే లెస్ క్రేకర్స్ - లెస్ పొల్యూషన్ - సేఫ్ వైజాగ్ పేరుతో ఆకాశదీపారాధన కు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. స్వాతి ప్రమోటర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ తాము వేసిన వెంచర్లలో ప్రకృతిని కాపాడే ఔషధ మొక్కలను పెంచడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జి. రామారావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఎంఎస్ఎన్ ంాజు, వైస్ ప్రెసిడెంట్ ఎంబిబిఎస్ సత్యనారాయణ పెద్ద సంఖ్యలో పర్యావరణ మిత్రులు, ప్రేమికులు స్వాతి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆగిన రైలు... కనిపించని సందడి

వారం రోజులుగా పర్యాటక ప్రాంతాలు వెలవెల




అరకులోయ : ఆంధ్రా ఊటీ అరకులోయ వచ్చే పర్యాటకుల సంఖ్య తగ్గడంతో సందర్శిత ప్రాంతాలన్నీ సోమవారం బోసపోయాయి. వారం సంతలో పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. విశాఖపట్నం నుంచి అరకులోయ వచ్చే పాస్ ఇంజన్ రైలు రద్దు ప్రభావం పర్యాటకంపై పడింది. ఆదివారం, సోమవారం జరిగిన మ్యూజియం, పద్మాపురం ఉద్యానవన్నాని సందర్శించిన వారి సంఖ్య మొత్తంగా 400కు మించలేదు. స్థానికంగా హోటల్ అతిథి గృహాలు పర్యాటకులు లేక వెలవెలబోయాయి.

## రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షునిగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు నియమించినందుకు హర్షం వ్యక్తం చేసిన ఇ.శ్రీనివాసరావు



సబ్బవరం: రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షునిగా అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు నియామకం జరిగినందుకు సబ్బవరం నుండి ఇ. శ్రీనివాసరావు అతని మిత్రులు తమ తమ ఆనందాన్ని, హర్షాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ఎన్నికల్లో టీడీపీ నాయకత్వం మంచి నిర్ణయం తీసుకుందని రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీ అభ్యర్థులను గెలిపంచే సత్తా ఉన్న నాయకున్ని నియమించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. విశాఖలో సీతమ్మధారల ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్వగృహంలో ఇ.శ్రీనివాసరావు ఆయన మిత్రులు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ కలెక్టరుకు 12 ఫోన్ కాల్స్




విశాఖపట్నం: జిల్లా కలె క్టరు కార్యాలయంలో సోమవారం జరిగిన డయల్ యువర్ కలెక్టర్‌కు 12 ఫోన్ కాల్స్ ద్వారా ఫిర్యాదు లందాయి. వీటిలో నాలుగు రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా మిగిలిన 8 వివిధ శాఖలకు సంబంధించినవి. డయల్ యువర్ కలెక్టరు ఫోన్ కాల్స్‌కు జాయింట్ కలెక్టరు సృజన సమాధానాలిచ్చారు. వీరితో పాటు జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, ప్రత్యేకు ఉప కలెక్టర్ గోవిందరాజులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సింహగిరీశుని దర్శించుకున్న శ్రీలంక సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి

సింహాద్రిపై కొలువై ఉన్న వరహాలక్ష్మీనృసింహ స్వామివారిని రిటైర్డ్ శ్రీలంక సుప్రీంకోర్టు న్యాయమూర్తి మోహన్ దంపతులు తది తరులు దర్శించుకున్నారు. తొలుత వీరికి ఆలయ సూపరింటెంట్ రమణ పూలమాలవేసి ఘనస్వాగతం పలికారు. అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానించారు. ముందుగా ఆయన కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. తరువాత వేదనదాల నడుమ బేడా చుట్టూ ప్రదక్షణ చేసి స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. తరువాత సూపరింటెంట్ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పోలీస్ స్టేషన్‌కు పరుగులు తీస్తున్న అగ్రిగోల్డ్ బాధితులు

అచ్యుతాపురం: అగ్రిగోల్డ్ సంస్థలో డబ్బులు జమచేసి నష్టపోయిన బాదితులు ఆన్‌లైన్ తనికీల కోసం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద సోమవారం బారులు తీరి ఉన్నారు. ఉదయం నుండి బాండ్ల వెరిఫికేషన్ కోసం క్యూ కట్టారు. గత 4 రోజులు నుండి అగ్రిగోల్డ్ బాదితులు డిపాజిట్ బాండ్లు, ఆదార్ నెంబర్లు, బ్యాంక్ ఖాతా పుస్తకాలతో ఆన్‌లైన్లో తమ వివరాలను నమోదు చేసుకునేందుకు స్టేషన్‌కు అదిక సంఖ్యలో పరుగులు తీస్తున్నారు. గతంలో ఆన్‌లైన్లో నమోదు చేసుకున్న వారితో పాటు నమోదు చేసుకోలేనివారు కూడా అదిక సంఖ్యలో వస్తున్నారు. అయితే కొంత మంది బాదితులు నమోదు ఏ విదంగా చేయించుకోవాలో తెలీయక నానా అవస్థలు పడుతున్నారు. గంటల తరబడి పోలీస్ స్టేషన్ వద్ద ఉండ వలసి వస్తుందని బాదితులు వాపోతున్నారు. ఏ విషయానికైనా సామాన్య ప్రజలు గంటల తరబడి క్యూలు కట్టి ఇబ్బందులు పడ వలసి వస్తుందని బాదితులు వాపోతున్నారు. ఇప్పటి కైనా అదికారులు స్పందించి అదనంగా మరో రెండు కౌంటర్లు ఏర్పాటు చేయాలని అగ్రిగోల్డ్ బాదితులు కోరుతున్నారు.



## గంగపుత్రులుకు అండగా జనసేన పార్టీ

ఉద్యోగాల విషయంలో కలెక్టర్‌ను కలిసిన మోటూరు సన్యాసినాయుడు



పరవాడ: పరవాడ మండలము ముత్యాలమ్మపాలెం గ్రామంలో గంగపుత్రలు ఉద్యోగాల విషయంలో జనసేన పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ నాయకులు సన్యాశినాయుడు మరియు బొద్దపుశ్రీను అన్నారు. గత కొన్నేళ్ళుగా ఫార్మాసిటిలో ఉద్యోగాలమ కోసము పోరాటము చేస్తున్న ఎవరూ స్పందించలేదని ముత్యాలమ్మ పాలెం గ్రామస్తులు అవేదన వ్యక్తము చేశారు. గంగపుత్రలు ఉద్యోగాలు విషయంలో అయన సోమవారము కలెక్టర్‌కు వినతి పత్రము అందజేశారు. కలెక్టర్‌కువినతి పత్రము అందజేసిన వారిలో గంగపుత్రలు మరియు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తలకు బలమైన గాయం

సింహాచలం : గ్రేటర్ విశాఖ 72వ వార్డ్ పరిది శ్రీనివాసనగర్ ప్రధాన రహదారిలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ప్రహల్లదపురంకు చెందిన దాసరి వరహాలు (45) తలకు బలమైన గాయం తగిలింది. ఏపి 31 డివై 7081 నెంబరుగల కారు శ్రీనివాసనగర్ కొండవైపు ఉన్న ఓ అపార్టుమెంట్ నుండి సైకిల్ పై వస్తున్న వరహాలుకు ఢీకొట్టింది. వెంటనే సైకిల్ వదిలి పైకి ఎగిరి కారు ముందుభాగంలో ఎడమవైపు కారు అద్దం తలకుతగిలి కిందడినట్లు గోపాలపట్నం ట్రాఫిక్ సిఐ కాంతారావు తెలిపారు. సంఘటన జరిగిన వెంటనే గోపాలపట్నం పోలీస్టేషన్ కు ఫోన్ రాగానే ట్రాఫిక్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని తీవ్రగాయాలు పాలైన వ్యక్తిని 108లో కెజిహెచ్ కు తరలించారు. అయితే గాయాలు పాలైన వ్యక్తి కోమాలో ఉన్నట్లు ట్రాఫిక్ సిబ్బంది తెలిపారు.

# వైయస్ఆర్ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో బంద్



విశాఖపట్నం : కార్పోరేట్ కళాశాలలో జరుగుతున్న ఆత్మహత్యలను నిరశిస్తూ వై.యస్.ఆర్.స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని కార్పోరేషన్ మరియు ప్రైవేట్ కళాశాలలో బంద్ నిర్వహించటం జరిగింది. ముందుగా బాసర, ఎన్.ఆర్.ఐ. కళాశాలల్లో క్లాసులు బహిష్కరించటం జరిగింది. నారాయణ, చైతన్య, ఎఫ్.ఐ.టి. జెడ్(ఫిట్జ్), సి.పి. అకాడమి, ఎసెంట్, మాస్టర్‌మైండ్ విద్యాసంస్థలు స్వచ్ఛం దంగా ముందుగానే బంద్ పాటించాయి. అనంతరం నారాయణ, ఆశీలమెట్ట అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించటం జరిగింది. అనంతరం వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు మాట్లాడుతూ నారాయణ కళాశాలలో విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతూ ఉన్నా, ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది. మన విద్యాశాఖామంత్రి గంటా శ్రీనివాస్‌గారు తూతూమంత్రంగా పర్యవేక్షించారే తప్ప ఆ కళాశాలలపై చర్యతీసుకున్న సందర్భాలు లేవు. 158 కళాశాలకు పర్మిషన్ లేదన్న గంటా శ్రీనివాసరావుగారు వాటిపై తీసుకున్న చర్యలు ఏమిటి అని ప్రశ్నిస్తున్నాం. మంత్రి గంటాగారు పత్రికలలో పోజింగ్ తప్ప చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మంత్రి గంటాగారు నారాయణ విద్యాసంస్థల, అధిపతి మంత్రి నారాయణను కాపాడుతూ డ్రామాలు ఆడుతున్నారని. దానిలో భాగంగానే తూతూమంత్రంగా పర్యటనలు చేస్తున్నారన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలకు కారణం అయినటు వంటి నారాయణ, చైతన్య విద్యాసంస్థలను వెంటనే సీజ్ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా నారాయణ మరియు చైతన్య విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి, గల్లీగల్లీకి విద్యాసంస్థల ఏర్పాటు చేసి, నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు నిర్వహించి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా గత రెండు సంవత్సరాలుగా విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులు పదుల సంఖ్యలో ఆత్మహత్యలు చేసుకొని మృతి చెందినప్పటికి విద్యామాఫియా అయినటువంటి నారాయణను రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు తన స్వభావంకోసం మంత్రి పదవి ఇచ్చి కార్పోరేట్ సెక్టార్‌కు వత్తాసు పలకడం జరిగింది. దీనిని వై.యస్.ఆర్.విద్యార్థి విభాగం తీవ్రంగా ఖండిస్తుంది.

శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్న వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం నేతలను 10మందిని అక్రమంగా అరెస్టు చేయటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేయటమే. ప్రాథమిక హక్కులను కూడా ఈ ప్రభుత్వం కాలరాస్తుందని అన్నారు.

## విజయభాను వార్తకు స్పందన

సింహాచలం : విజయ భాను వార్తకు స్పందన. ఇటీవల పత్రికలో వచ్చిన చాలా గోపురాలు కూలి పోవడా నికి రావిమొక్కలే కారణమనే విషయం తెలి యదా...? వార్తకు సింహాచలం దేవస్థానం సాంకేతిక విభాగం అధికారులు స్పందించి ఆలయ గోపురాలు, ప్రహారీ గోడ పై మొలచిన రావి, ఇతరత్రా మొక్కలను డిఈ మల్లీస్వరరావు దగ్గరుండి సిబ్బందిచే వాటిని తొలగించటం జరిగింది. ఇకపై ఎప్పటికప్పుడు ఆలయ పరిసర ప్రాంతాలన్నీ శుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని క్రింది స్థాయి అధికారులకు ఆదేశించారు.

## బడుగు బలహీన వర్గాల వారు ఇళ్లు నిర్మించుకోవడానికి వీలుగా వారిని చైతన్యపరచాలి



జిల్లా కలెక్టరు ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం : జిల్లాలో వివిధ సంక్షేమ కార్యక్రమాల క్రింద బడుగు, బలహీన వర్గాల వారికి కేటాయించిన ఇళ్ల వారు నిర్మించుకోవడానికి వీలుగా వారిని చైతన్యపరచాలని, ఒప్పించాలని, దగ్గరుండి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టరు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో ఆయన జిల్లా గృహ నిర్మాణశాఖ ఇంజనీర్లతో జిల్లాలో వివిధ పథకాల క్రింద అమలగుచున్న గృహ నిర్మాణాల పనుల పురోగతిని సమీక్షించారు. గృహ నిర్మాణశాఖ ఇంజనీర్లు లబ్ధిదారులతో మమేకమై, ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించాలని, మండలాల వారీగా గృహ నిర్మాణాలను సమీక్షించారు. పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో గృహ నిర్మాణాల ప్రగతి మందకొడిగా సాగుతున్నందున జిల్లా కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. వర్షాలు పడుతున్నందున నిర్మాణపు పనుల వేగవంతం చేయలేకపోతున్నామని ఆయా మండలాల సహాయ ఇంజనీర్లు తెల్పగా, ఏజెన్సీ ప్రాంతంలో వర్షాలు పడడం మామూలేనని, ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించి పనులు పూర్తి చేయాలని హితవు పలికారు. త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలన్నారు. గృహనిర్మాణ ప్రాజెక్టు అధికారి ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల అక్టోబరు 2న లక్ష ఇళ్లకు గృహ ప్రవేశం నిర్వహించామని, మరలా జనవరి నెలలో లక్ష గృహాలకు గృహ ప్రవేశం నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలందాయని, అందుకోసం జనవరి లోగా లక్ష గృహాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందేలా నెలవారీ లక్ష్యాలను నిర్ధేశించుకొని పనిచేస్తున్నామని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లాకు చెందిన గృహ నిర్మాణశాఖ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## విద్వేషాలు పెచ్చరిల్లుతున్నాయి

ఐక్యరాజ్యసమితి విద్యా శాస్త్రీయ సాంస్కృతిక సంస్థ (యునెస్కో) నుంచి తప్పుకోవాలని అమెరికా నిర్ణయించడం ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న ఒంటెద్దు పోకడకు నిదర్శనం. రిపబ్లికన్లు అధికారంలో ఉన్నా, డెమొక్రాట్లు పరిపాలించినా ఎంతో కాలంగా అమెరికా ఐక్యరాజ్యసమితి పట్ల కంటగింపుగా వ్యవహరిస్తున్నది. అయితే ట్రంప్ మిగతా వారితో పోలిస్తే ఇటువంటి దుందుడుకు విధానాలలో ఒకడుగు ముందే ఉండేరకం. అందువల్ల పాలస్తీనా వెస్ట్‌బ్యాంక్‌లోని హెబ్రాన్‌ను ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించడం ఒక కారణంగా దొరికింది. యునెస్కో ఇజ్రాయెల్ వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తున్నదని ఆరోపిస్తూ అమెరికా వైదొలిగింది. అమెరికా యునెస్కోకు ఇప్పటికే యాభై కోట్ల డాలర్లు బాకీ ఉన్నది. ఆర్థికంగా చిక్కుల్లో ఉన్న యునెస్కో అమెరికా వెళ్ళిపోవడం వల్ల మరింత ఇబ్బందిని ఎదుర్కొంటుంది. ప్యారిస్ వేదికగా పనిచేసే యునెస్కో ప్రపంచ వ్యాప్తంగా వారసత్వ ప్రదేశాల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నది. సాంస్కృతిక రంగంలో ఎనలేని కృషి చేస్తున్నది. ప్రపంచమంతా విద్వేషాలు పెచ్చరిల్లుతున్న నేపథ్యంలో, సాంస్కృతిక సంస్థల ప్రాధాన్యాన్ని పెంచవలసిన అవసరం ఉన్నది. అమెరికా సభ్యత్వంతో నిమిత్తం లేకుండా యునెస్కోను కాపాడుకోవడం ప్రపంచ దేశాల బాధ్య త. అమెరికాకు ఆగ్రహం వస్తుందని, ఇజ్రాయెల్ ఇరుకున పడుతుందని తెలిసి కూడా యునె స్కో పాలస్తీనా వారసత్వ స్థలాలను గుర్తించడం అభినందనీయం. సాంస్కృతిక రంగంలో రాజకీయాలను చొప్పించి అంతర్జాతీయ కృషికి ఆటంకం కలిగించడానికి ఏ దేశం ప్రయత్నించినా సమర్థనీయం కాదు. ఆర్థిక తోడ్పాటును ఆయుధంగా వాడుకొని అంతర్జాతీయ సంస్థల విధానాలను ప్రభావితం చేయాలని ప్రయత్నించిన అమెరికా భంగపడిన పర్యవసానమిది. అమెరికా యునెస్కో నుంచి వెళ్లి పోవడం, ఒత్తిడి తేవడం ఇది మొదటిసారి కాదు. ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ కానీ, ఇతర అనుబం ధ సంస్థలు కానీ అంతర్జాతీయ రాజకీయాలలో న్యాయబద్ధంగా వ్యవహరించడం అమెరికాకు ఎప్పుడు నచ్చదు. 1983లో రొనాల్డ్ రీగన్ అధ్యక్షునిగా ఉన్నప్పుడు అమెరికా యునెస్కో నుంచి వైదొలిగింది. యునెస్కో వామపక్ష సంస్థగా మారి సోవియెట్ యూనియన్ అనుకూల ఎజెండాను అమలు చేస్తున్నదంటూ ఆనాడు ఆరోపించింది. ఇరాక్‌పై దాడి చేసి సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని కూలదోయాలని నిర్ణయించుకున్నప్పుడు, అమెరికాకు ఐక్యరాజ్యసమితి అవసరం ఏర్పడ్డది. దౌత్య విధానాల ద్వారా ప్రపంచ దేశాల మద్దతు కూడగట్టే క్రమంలో 2002లో మళ్ళా యునెస్కోలో చేరింది. ఇప్పుడు యునెస్కో నుంచి అమెరికా వైదొలుగడం కూడా హటాత్తుగా జరిగింది కాదు. 2011లో యునెస్కో పాలస్తీనాకు పూర్తి స్థాయి సభ్యత్వం ఇచ్చింది. అమెరికా 1990 దశకంలో చేసుకున్న చట్టం ప్రకారం ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ ఏదైనా సరే, పాలస్తీనాకు పూర్తి స్థాయి సభ్యత్వం ఇస్తే, ఆ సంస్థకు నిధులు నిలిపివేయాల్సి ఉంటుం ది. దీంతో ఒబామా ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో యునెస్కోకు నిధులు ఇవ్వడం నిలిపివేసిం ది. ఇందుకు ప్రతిగా యునెస్కో 2013లో అమెరికాకు ఓటింగ్ హక్కు లేకుండా చేసింది. గత జూన్ నెలలో యునెస్కో ఇజ్రాయెల్‌ను జెరూసలెంను ఆక్రమించుకున్న దేశంగా ప్రకటించింది. ఈ పరిణామం కూడా అమెరికాకు ఆగ్రహం తెప్పించింది. ఇప్పుడు తాజాగా యునెస్కో డైరెక్టర్ జనరల్ పదవికి జరుగుతున్న ఎన్నికల్లో అమెరికా అనుకూల అభ్యర్థి గెలిచే అవకాశాలు లేకపోవడం కూడా ట్రంప్‌కు ఆగ్రహం కలిగించింది. ట్రంప్ భావిస్తున్నట్టు ఐక్యరాజ్యసమితి అమెరికా వ్యతిరేకతతో కూడా వ్యవహరించడం లేదు. ఇరాక్, అఫ్ఘానిస్థాన్, ఇరాన్, ఉత్తర కొరియా తదితర దేశాల పట్ల అమెరికా విధానాలు వివాదాస్పదంగా ఉన్న ఐక్యరాజ్యసమితి అడ్డుకోలేకపోయిందనే విమర్శలు ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సభ్యదేశంగా అమెరికాకు శాశ్వత సభ్యత్వం, వీటో హక్కు ఉన్నది. ఈ మేరకు ప్రపంచ శాంతికి, సాంస్కృతికాది రంగాలలో సౌహార్ద్రతకు పాటుపడవలసిన బాధ్య త అమెరికాకు ఉన్నది. కానీ ఐక్యరాజ్యసమితి మిగతా సంస్థల నుంచి కూడా తప్పు కుంటామ ని అమెరికా తాజాగా హెచ్చరించడం ఆశ్చర్యకరం. క్రమంగా ఐక్యరాజ్యసమితినే బలహీనపరుస్తున్నది. ట్రంప్ అధికారానికి వచ్చిన తరువాత అమెరికాను అంతర్జాతీయ రాజకీయాలలో ఏకాకిగా మారుస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. పసిఫిక్ ప్రాంత దేశాలతో ఒబామా ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం నుంచి అమెరికా ఇటీవలే వైదొలిగింది.

# జిల్లాలో కేంద్ర అధ్యయన బృందం పర్యటన పూర్తి

- కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై పరిశీలన

-పథకాల అమలులో లోటుపాట్లు వుంటే తెలియజేయండి: కేంద్ర బృందానికి ఇన్‌చార్జి కలెక్టర్ సూచన



విజయనగరం : జిల్లాలో వారంరోజుల పాటు పర్యటించి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించిన అధ్యయన బృందం సోమవారంతో తన పర్యటన పూర్తిచేసింది. భువనేశ్వర్‌లోని సెంట్రల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ప్రదీప్ సాహు, హనుమాన్ మిశ్రాలతో కూడిన ఇద్దరు సభ్యుల బృందం జిల్లాలోని పది గ్రామాల్లో పర్యటించి కేంద్ర గ్రామీణాభివృద్ధి పథకాల అమలుపై అధ్యయనం చేసింది. ఈ బృందం సభ్యులు తమ పర్యటన పూర్తయిన సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీకేష్ లత్కర్‌ను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. జిల్లాలో కేంద్ర పథకాలపై తమ బృందం చేసిన అధ్యయనం గురించి వివరించారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, గృహనిర్మాణం, సామాజిక భద్రతా ఫించన్లు, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం, పంచాయతీరాజ్ సంస్థల పనితీరు, పాఠశాల విద్య, మధ్యాహ్న భోజనపథకం తదితర అంశాలపై తాము అధ్యయనం చేసినట్లు వివరించారు. బొండపల్లి, మెరక ముడిదాం, కురుపాం, విజయనగరం మండలాల్లో పర్యటించినట్లు వారు తెలిపారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిహామీ నిధులతో మౌలిక వసతులు కల్పించడం బాగా జరుగుతోందని బృందం సభ్యులు పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనపథకం సంతృప్తికరంగా అమలు జరుగుతున్నట్టు గుర్తించామన్నారు.

ప్రభుత్వ పథకాల అమలులో ఏవైనా లోపాలు వున్నట్లు గుర్తించినట్లయితే వాటిని జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని బృందం సభ్యులను ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీకేష్ లత్కర్ కోరారు. ఆయా లోటుపాట్లను సరిదిద్దుకొని పథకాలను మరింత సమర్థంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. జిల్లాలో 3500 అంగన్‌వాడీ కేంద్రాలు వున్నాయని, వీటన్నింటికీ శాశ్వత స్థాయి భవనాలు నిర్మిస్తున్నట్టు ఇన్‌చార్జి కలెక్టర్ వివరించారు. యీ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, ఇతర మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఇ-పంచాయతీల ద్వారా మరిన్ని సేవలు అందించేందుకు ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. కేంద్రానికి అందజేసే నివేదిక ప్రతిని జిల్లా యంత్రాంగానికి ఇస్తామని, దీని ఆధారంగా పథకాల్లో లోపాలు సరిచేసుకోవచ్చని బృందం సభ్యులు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో డ్వామా పి.డి. రామచంద్రరావు, డిఆర్‌డిఏ పి.డి. సునీల్ రాజ్‌కుమార్, హౌసింగ్ పి.డి. రమణమూర్తి, జిల్లాపరిషత్ సి.ఇ.ఓ. టి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

విజయనగరం: శ్రీ మన్నార్ రాజగోపాలస్వామి వారి ఆలయం నందు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక రాజీవ్ స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించుచున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి వివిధ జిల్లాల నుండి హాజరు అయిన అభ్యర్థులకు ర్యాలీ జరుపుచున్న ప్రదేశములో రాత్రి భోజనము ఆలయంలో రాత్రి బస ఏర్పాటు చేసియున్నారు. సెట్విజ్ సి.ఇ.ఓ., శ్రీ ఎం.సత్యనారాయణ గారు

ఈ రోజు స్వయంగా అలయమునకు వెళ్లి డా. సతీష్ మాటూరు, పర్యవేక్షకులు, శ్రీ అవనపు శివప్రసాద్ సెక్రటరీ, శ్రీ కె.వి.ఎస్.కె.ప్రసాద్ (హిమంశు), కమిటీ మెంబర్ వారులను కలిసి మీ ఆలయ కమిటీ సభ్యులు చేసిన సేవలు ప్రసంశనీయమని కొనియాడి అందరు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

# పేదల సంక్షేమమే ధ్యేయంగా ఇంటింటికి టిడిపి

పార్వతీపురం: తెలుగుదేశం ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. పట్టణంలోని 8, 9 వార్డుల్లో ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం వార్డుల్లో పలువీధుల్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలపైనా, సమస్యలపైనా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం పేదలకు గూడు కల్పించేందుకు ఎన్‌టిఆర్ గృహ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఇంత వరకు గూడునిర్మించుకోలేనివారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అలాగే చంద్రన్నబీమా, పింఛన్లు, మౌళిక సదుపాయాలు, తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, ఆయా వార్డు కౌన్సిల్ సభ్యులు హేమలత, ఎస్.గౌరీశ్వరి, టిడిపి పట్టణ అధ్యక్షులు కోలా వెంకటరావు, కౌన్సిల్ సభ్యులు బార్నాల సీతారాం, కె.వెంకటరావు, సిహెచ్.వెంకటరమణ, ఎఎంసి మాజీ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్లు రెడ్డి శ్రీనివాసరావు, కోలా మధుసూదనరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎఎస్పీ

పార్వతీపురం: విద్యార్థులు తమ ప్రాంతాలతోపాటు ఇతర ప్రాంతాల్లో స్వచ్ఛతేసేవకు సహకరించాలని పార్వతీపురం ఎఎస్పీ అమిత్‌బర్దార్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛతేసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కళాశాల ఆవరణలో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాలను తొలగించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవని, అలాగే ఇతర ప్రాంతాల్లో కూడా పరిశు భ్రతకు సహకరించాలని సూచించారు.

ఈ మేరకు విద్యార్థులకు పలు ఎకనామిక్స్ సబ్జెక్టుపై పలు ప్రశ్నవేశారు.

వారుచెప్పిన సమాదానలతో సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సీఐ జి.రాంబాబు, ఎస్ఐలు ఎం.రాజేష్, షేక్‌ఫకృద్ధీన్, ఎఎస్ఐ వివిరమణమూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ వై.నాగేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ యూనిట్-1, 2, 3 ప్రాజెక్టు అధికారులు డి.తవిటినాయుడు, ఎస్.రమణ, తెర్లి రవికుమార్, పోలీస్‌సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కవి సమయం

## కన్న ఋణం-పరమ భాగ్యం

ప్రపంచమంటే... పూజ్యమం
పదిలం, పదిలం, పదిలం
ప్రపంచ మంటే... జీవులు
పదిలం, పదిలం, పదిలం.
బిడ్డ కలిగితే... సెగను కాపుతు
ఉగ్గును కుడిపి... ముద్దులొలుకుతు
చనుబాలును పెట్టి... బుజ్జి నెరుముతు
లాలల పాడి... బొద్దుగ ముద్దు.
కానుపు యిచ్చే తల్లి...
కాసిన ఋణమే ప్రేమ
తల్లి, తండ్రి ప్రేమ...
ఇంత పెంచితే...? ఎంతవరకు బంధం
అంతవారికి... ఎంతవరకు సొంతం
ముసలితనముకూ... చెయ్యూత లేనిదారి
దాతలు పెట్టే... నీడ పట్టుమాది.
కడసారి చూపుకు... కన్నబిడ్డలేరి
ఋణము తీర్చుకున్న... మోసునోళ్ళు వేరె
ప్రపంచమంతా... ఏమి యిలాగుందా?
కొంతవరకు మాత్రమే... ఔనంటుందా?
మరి, కొంతమట్టుగా... కాదంటుందా?
మనసు మరుపులేక రక్తసొరుసుమాది
కన్నవారి సేవే - పరమ భాగ్యమంది
ఎంతమట్టుగా - పుణ్యమంటుంది?
సమాజమా... ఇలా... అలా....గుంది.

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512

# పంచాంగం

మాసం : అశ్వీయుజ ; తిథి : త్రయోదశి రా. 11.44
పుబ్బ ఉ. 7.49 వ.మ. 3.36ల 5.09
మంగళవారం 17-10-2017

**మేషం** : ఆత్మీయులకు విలువైన కాను కలు అంద జేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. **వృషభం** : దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. **మిధునం** : ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవు తుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధిక మవుతాయి. **సింహం** : అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. స్త్రీలకు పరిచయాలు, వ్యాప కాలు అధికమవుతాయి. **కన్య** : నిరుద్యోగులు ఇంట ర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగు తుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటం కాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందు లెదుర్కొంటారు. **తుల** : నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహ కరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సా హం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోప కరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడ తాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగు తాయి. **మకరం** : మనసులో భయాందోళనలూ అను మానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. **కుంభం** : వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడ టంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది. **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచార సాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి.



# రసరమ్యం...రాఘవేంద్ర చరితం

## సంకీర్తన

శ్రీరాఘవేంద్రులు జ్ఞాన సంపన్నుడు, సిద్ధ పురుషుడు. పిలిస్తే పలికే ప్రత్యక్ష దైవం. మంత్రాలయంలోని బృందావన సన్నిధానంలో భక్తులు పొందే శాంతి సంతృప్తుల మాటల కందనివి. అలజడి, అశాంతి, ఆందోళనలతో నిండిన నేటి కుహనా నాగరిక సమాజానికి అటువంటి సత్పురుషుల సాహిత్యం, సాన్నిహిత్యం, సాన్నిధ్యం ఎంతో అవసరం. అది నిరంతరం వెలిగే అఖండ జ్యోతి. ఈ చిన్న శ్లోకం శ్రీ రాఘవేంద్రుల వ్యక్తిత్వాన్ని దైవత్వాన్ని శక్తిమత్వాన్ని సూచిస్తుంది.

**ఆరాధ్యదైవం**

మధ్వ సాంప్రదాయంలో ఆధ్యాత్మికంగా అత్యున్నత స్థాయికి చెందిన యతివరేణ్యుడు శ్రీ రాఘవేంద్రస్వామి. నిత్య సత్య చైతన్యమూర్తి. భౌతికంగా కనిపించకపోయినా తన దివ్య మహిమలతో, లీలలతో ఆశ్రిత భక్తకోటికి దయామయుడుగా ఆపద్బాంధవుడుగా, రక్షకుడుగా ఆరాధ్య దైవమైనాడు. శ్రీ రాఘవేంద్రస్వామి పీఠాధిపత్యం వహించిన తర్వాత అంతవరకు సమతీంద్ర మఠంగా ఉన్నది రాయ మఠంగా మార్పుచెందింది. గత జన్మలలో దేవతాగణంలో శంకువరుణుడనీ, తదుపరి భక్తప్రహ్లాదుడనీ, ఇటీవలి కాలంలో వ్యాసరాయలనీ శ్రీ రాఘవేంద్రుని గురించి మధ్వ సంప్రదాయం విశ్వాస పూర్వకంగా భావిస్తుంది. దానిని కర్నాటక హరిదాస సంప్రదాయం కూడా సమర్థిస్తుంది.మధ్వ గురుపరంలో శ్రీరాఘవేంద్రులది విశిష్టస్థానం. జీవసమాధి చెంది మూడువందల ఏళ్లు దాటినప్పటికీ ఆయన శక్తి ప్రభావం నిత్య నూతనంగా వర్థిల్లుతున్నదనడానికి నిరంతరాయంగా భక్తి ప్రపత్తులతో బృందావన దర్శనానికి వస్తున్న అపార జన సందోహమే సాక్ష్యం.పేదరికంతో మగ్గిన స్వామి శ్రీ రాఘవేంద్రస్వామి 1571లో కాంచీపురం సమీపం లోని భువనగిరిలో నిరుపేద కుటుంబంలో పవిత్రవర్తనులైన తిమ్మన్నభట్టు, గోపికాంబ దంపతులకు జన్మించాడు. తల్లిదండ్రులుపెట్టిన పేరు వెంకట నాధుడు. వీరి తాతగారు శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన వైణికుడిగా వుండేవారు. వెంకటనాథుడి బాల్యంలోనే తల్లిదండ్రులు గతించారు. బావగారైన లక్ష్మీనారాయణ చేరదీశాడు. బావగారి పెంపకంలోనే వెంకటనాథుడు సర్వశాస్త్ర పారంగతుడయ్యాడు. యుక్తవయసు రాగానే సరస్వతి అనే కన్యతో వివాహమైంది. ఓ పిల్లవాడు కూడా పుట్టాడు. కాని వెంకటనాధునికి దరిద్రం దావాలనంలా చుట్టుముట్టింది. ఆదుకునేవారెవరు లేరు. నిస్సహాయ స్థితిలో వెంకటనాధుడు భార్యాబిడ్డలతో కలిసి కుంభకోణం చేరుకున్నాడు. అనూహ్యంగా అక్కడ తాత్కాలికంగా బసచేసిన సుధీంద్ర తీర్థులవారి ఆశ్రయం లభించింది.సుధీంద్రుడు కొత్త శిష్యుడైన వెంకట నాధుని ఎంతో ప్రేమగా ఆదరించాడు. శిష్యుని అసమాన్య ప్రజ్ఞా పాటవాలకు ఆశ్చర్యపోయాడు. అతని మేథాశక్తిని, శాస్త్ర జ్ఞాన ప్రావీణ్యాన్ని అభినందిం చకుండా ఉండలేకపోయాడు. జ్ఞాన వరిష్టుడైన వెంకటనాధుని వినయ విధేయతలు చిత్తశుద్ధి గురువైన సుధీంద్ర యతీంద్రులను బాగా ఆకర్షించాయి. వయోభారంతో వున్న సుధీంద్రులు శిష్యుడైన వెంకటనాధుని ఒకరోజు చేరపిలిచి వెంకట నాథా! నేను వృద్ధాప్యంలో ఉన్నాను. ఈ శరీరం నేడోరేపో అన్నట్టుగా ఉంది. రామచంద్రమూర్తి ఆరాధన నిరంతరాయంగా కొనాగించేందుకు నా తర్వాత ఈ పీఠాధిపత్యం నీవు వహించాలి అని తన మనసులోని కోరికను బయటపెట్టాడు.

తకు భార్యాబిడ్డలున్నారని కుటుంబ పోషణ చేసి వారిని సుఖపెట్టడం తన బాధ్యత అని తన అశక్తతను వెల్లడించాడు వెంకటనాథుడు. గురువుగారి కోరికను తీర్చలేకపోతున్నందుకు వ్యాకులపడుతూ ఇంటికి చేరు కున్నాడు. భార్యకేమీ చెప్పలేదు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# నాతవరంలో ఇంటింటికి టీడీపీ



నాతవరంలో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

నాతవరం : సోమవారం మండల కేంద్రమైన నాతవరంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమం చేపట్టారు. ముందుగా నాతవరం మెయిన్ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించి ర్యాలీగా వెళ్లి రామాలయం నుంచి ప్రతీ ఇంటికి వెళ్లి టీడీపీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు చంద్రన్న బీమా, డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ, పింఛన్లు పై వివరించారు. టీడీపీ మూడేళ్ల పాలనలో ఎన్నో అద్భుతాలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, స్థానిక ఎంపిటిసి అపిరెడ్డి మాణిక్యం, టీడీపీ యూత్ నాయకులు శెట్టి లోవ, ఇటంశెట్టి దివానం, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ అధికారంలోకి వస్తే బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## వైసీపీ ఉత్తరనియోజక వర్గం సమన్వయ కర్త సనపల చంద్రమౌళి



విశాఖపట్నం : వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే బి.సి లను గుర్తించి వారికి చేయూతనిచ్చేవిధంగా కృషి చేయాలని వైసిపి ఉత్తరనియోజక వర్గం సమన్వయ కర్త సనపల చంద్రమౌళీ అన్నారు. ఈమేరకు విజయవాడ వైకాపా పార్టీ కార్యలయంలో సోమవారం నిర్వహించిన బి.సి ముఖ్యనాయకుల సమావేశంలో వైకపా అధ్యకుడు జగన్ మోహన్ రెడ్డి పార్టీ బి.సి నాయకుల అభిప్రాయాలని సేకరించారు సమవేశంలో పాల్గున్న వైకాపా ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త సనపల చంద్రమౌళీ బి.సి సామాజిక వర్గం పై తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ప్రస్తుత టీడీపి ప్రభుత్వం బి.సి ల పై నిర్లక్ష్యం చేస్తుందని ఒక్క ఉత్తర నియోజక వర్గం లోనే 40 శాతం బి.సి సామాజిక వర్గానికి చెందిన వారున్నారని అందులో శ్రీకాకుళం ,విజయనగరం జిల్లాలకు చెందినవారు నిర్మాణ రంగంలో కూలీలుగా ఉపాధి రీత్యా విశాఖలో స్థిరపడి వివిద పనులు చేసుకుంటూ కనీస వసతులు లేక దయానిక పరిస్థితులలో జీవనం సాగిస్తున్నారని వైకాపా అధికారం లోకి వస్తే బి.సి సామాజిక వర్గాన్ని గుర్తించి బి .సి కార్పోరేషన్ ఏర్పాటు చేసి వారిపిల్లలకు విద్యతో పాటుగా ఉపాది అవకాశం కల్పించాలని పార్టీ అధిష్టానానికి కోరారు.

# దూర ప్రాంతాల నుంచి ప్రజలను తీసుకువచ్చి ఇబ్బందులు పెట్టద్దు

## ప్రజాసంఘాల నాయకులకు ఆర్డీవో సూచన



నర్సీపట్నం : ప్రజాసమస్యల పరిష్కారం కోసం దూర ప్రాంతాల నుంచి ప్రజలను ఎక్కువ మందిని తీసుకువచ్చి ఇబ్బందులు పెట్టవద్దని ఆర్డీవో కె.సూర్యారావు కొంత మంది ప్రజాసంఘాల నాయకులకు సూచించారు. సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తున్నామన్నారు. అందుకే వస్తున్న ఫిర్యాదుల సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. ఫిర్యాదులు ఖచ్చితంగా పారదర్శకంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మాకవరపాలెం, కోటవురట్ల తదితర మండలాల నుంచి ప్రజలు వచ్చి తమ భూసమస్యలు పరిష్కరించాలంటూ, పట్టాలు ఇవ్వాలంటూ ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చారు.

# మరుగుదొడ్లు త్వరితగతిన నిర్మించేందుకు కమిటీలు

## ఎంపిడిఒ ఎన్.జయమాధవి



నర్సీపట్నం : గ్రామాల్లో మరుగుదొడ్లు త్వరితగిన నిర్మించేందుకు గ్రామంలో ఉన్న ఉద్యోగులు, సంఘాలు అందరితో కలిపి కమిటీలు ఏర్పాటు చేయాలని ఎంపిడిఒ ఎన్.జయమాధవి సూచించారు. సోమవారం పంచాయతీ కార్యదర్శులు, పరిపాలానాధికారులు, ఈవోపిఆర్‌డిలతో ప్రత్యేక సమావేశాన్ని తన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ గ్రామంలోనూ అంగన్వాడీ, ఆశ, ఐకెపి, ఎన్‌ఆర్‌ఇజిఎస్‌తో పాటు ప్రజాసంఘాలు, స్వచ్ఛంధ సంస్థలతో కలిపి కమిటీలు నిర్వహించాలన్నారు. ఆ కమిటీల ద్వారా సర్వే చేయించి గ్రామంలో త్వరితగతిన మరుగుదొడ్లు నిర్మించేందుకు అందరూ దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి ప్రేమలీలా, వేములపూడి పంచాయతీ పరిపాలానాధికారి సుబ్రహ్మణ్యం, కార్యదర్శులు భాగ్య, ప్రకాష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూరు వైసిపి నూతన కార్యవర్గం ఎన్నిక

కొయ్యూరు : వైసిపి మండల నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి రాజేంద్రపాలెం పార్టీ కార్యాలయంలో ప్రకటించారు. అధ్యక్షునిగా బూదరాళ్ల సర్పంచ్ సుమర్ల సూరిబాబును ఎంపిక చేశారు. పార్టీ యువత విభాగం నుంచి జల్లిబాబులను అధ్యక్షునిగా, మహిళా విభాగం నుంచి నల్లగొండకు చెందిన జె.రాజులమ్మను నియమించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అందరి సమన్వయంతో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. సూరిబాబు, బాబులు మాట్లాడుతూ అందరి సమన్వయంతో పార్టీని ముందుకు తీసుకెళ్లామని తెలిపారు. ప్రతి నెల విధిగా కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. రాజులమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఈశ్వరిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తామన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గాడి సత్యనారాయణ, టిఎస్ రాందాసు, జర్త లక్ష్మితో పాటు కొందరిని జిల్లా రాష్ట్ర కార్యవర్గం సభ్యులుగా ప్రతిపాదించినట్లు చెప్పారు.

# కమ్యూనిస్టు పార్టీ(సిపిఎం)ను రద్దు చేయాలంటూ బిజెపి ర్యాలీ



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

నర్సీపట్నం : కమ్యూనిస్టు పార్టీలు(సిపిఎం)ను రద్దు చేయాలని బిజెపి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చారు. పార్టీ ద్వారా బిజెపి కార్యకర్తలను హేయంగా చంపేస్తున్నారంటూ సిపిఎం నాయకుల ఫొటోలకు చెప్పు దండలు వేసి అబీద్‌సెంటర్‌లో దిష్టిబమ్మను దగ్ధం చేశారు. వారు మానవహారంగా ఏర్పడి నినాదాలు చేయడంతో అబీద్‌సెంటర్‌లో కొంత సేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. అనంతరం వీరంతా ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చారు. కమ్యూనిస్టుల కాలం చెల్లిందంటూ సిపిఐ, సిపిఎం పార్టీలనుద్దేశించి దూషణకరమైన మాటలు, నినాదాలు పట్టణంలో మైక్ ద్వారా నినాదాలు చేశారు. వందేమాతారం పాడితేనే భారతదేశంలో ఉండాలి, లేదంటే దేశం విడిచివెళ్లిపోవాలని ప్రత్యేకంగా నినాదాలు చేశారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా కొంత మంది మహిళలను, మరికొంత మంది కార్యకర్తలను ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి నాయకులు కాళ్ల సుబ్బారావు, పాకలపాటి అరవింద్‌కుమార్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లకి ఇరువైపులా మొక్కలు

యలమంచిలి రూరల్ : పర్యావరణ పరిరక్షణలో భాగంగా రహదారులకి ఇరువైపులా మొక్కలు నాటుతున్నట్లు వెలుగు ఏపిఎం కె.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విజయభానుతో మాట్లాడుతూ పులపర్తి జంక్షన్ నుంచి ఏటికొప్పాక గ్రామం వరకు ఇప్పటికే మొక్కలు నాటి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే పులపర్తి నుంచి ఏటికొప్పాక అక్కడి నుంచి జంపపాలెం వరకు సుమారు 8వేల మొక్కలు నాటామని తెలిపారు.


# హెల్మెట్ ధరించాలని పోలీసుల ర్యాలీ

యలమంచిలి రూరల్ : హెల్మెట్ ధరించాలని యలమంచిలి రూరల్ సిఐ విజయనాధ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీ చేస్తూ బస్టాండ్ నుంచి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి హెల్మెట్ ధరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐ విజయనాధ్ మాట్లాడుతూ ద్విచక్రవాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. లైసెన్సులు లేకుండా వాహనాన్ని నడిపితే కేసులు తప్పవన్నారు. విద్యార్థులు దీనిపై పూర్తిగా అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి రూరల్ ఎస్సై చక్రధరరావు, రాంబిల్లి ఎస్సై వెంకటస్వామి, అచ్యుతాపురం ఎస్సై దినబంధు, పోలీసు సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 17న మండల సర్వసభ్య సమావేశం

రావికమతం : ఈ నెల 17న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ జయప్రకాశరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఎంపిపి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండల ప్రత్యేకాధికారి హాజరు కానున్న దృష్ట్యా సంబంధిత శాఖల అధికారులు అభివృద్ధి పనులు వివరాలతో రావాలని తెలిపారు. గౌరవ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు హాజరు కావాలని కోరారు.

# కోటి ఆశల్లో అగ్రిగోల్డ్ బాధితులు



కొత్తవలస: రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను ప్రభుత్వం నేటి వరకు జాప్యం చేయడంతో వస్తుందో, రాదో అని అనుమానంతో ఉన్నా అగ్రిగోల్డ్ బాధితుల వివరాలు సేకరించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడంతో అగ్రిగోల్డ్ బాధితులకు ఊరట కలిగింది. మరో ప్రక్క రాష్ట్ర పోలీసు బాస్ (డిజిపి) పోలీసుశాఖరు ఆదేశించడంతో అగ్రిగోల్డ్ బాధితుల్లో నమ్మకం పెరిగి పోలీసు స్టేషన్‌లో తమ వివరాలు నమోదుకు గత నాలుగు రోజుల నుంచి బారులు తీసారు. స్థానక మండలంలో సుమారు 5 వేల మంది బాధితులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సిఐ బి.లలిత, ఒక్క అడుగు ముందుకేసి గ్రామ పంచాయితీ కార్యకర్తలు, విఆర్‌ఓలతో సమావేశమై గ్రామాలలో టాం టాం చేయించడంతో బాధితులు స్పందించి తమ వివరాలతో పోలీసు స్టేషన్ వద్ద బారులు తీశారు. ఎస్ఐ ఎం. ప్రశాంతకుమార్ ఆద్వర్యంలో సిబ్బంది స్త్రీ శక్తి భవనం వద్ద, పోలీస్ స్టేషన్‌లో బాండ్లు పరిశీలన కేంద్రాలు ఏర్పాటు చేసి, వివరాలు ఆన్‌లైన్లో సమోదు చేస్తున్నారు. గత నాలుగు రోజుల నుంచి సర్వర్ సిగ్నల్ అందక, ఇబ్బంది పెట్టినప్పటికి, పోలీసు సిబ్బంది అష్టకష్టాలు పడి అగ్రిగోల్డ్ బాధితుల వివరాలు నమోదు చేస్తున్నారు. మండలంలో కొత్తవలస, మంగళపాలెం, వియ్యంపేట, తుమ్మిరిపల్లి, దిందేరు, వి.బి.పురం, ఉత్తరావల్లి, రాచిపాత్రునిపాలెం, ప్రాంతాల నుంచి అధికంగా బాధితులు పాల్గొన్నారు. గత నాలుగు రోజుల నుంచి సోమవారం వరకు 1000 మంది బాధితులు వివరాలు నమోదు చేసామని ఎస్ఐ ప్రశాంత్‌కుమార్ తెలిపారు. బాధితులు ఎంతమంది వచ్చిన నిర్లక్షయం చేయకుండా వివరాలు నమోదు చేస్తామని తెలిపారు.

**IN THE HONOURABLE COURT OF THE 13th ADDL. DISTRICT JUDGE AT GAJUWAKA**

**O.S.19/16**

**Between :**
**Gudivada Appa Rao ...Plaintiff**
**And**
**M/s Ennor Cargo Container Terminal Pvt.Ltd., & 5 Others ...Defendants**
**To**
**D-4 Eti Krishna Prasad, S/o.Rama Krishna**
**Hindu, aged 36 years**
**R/o.62-5-31/1, Jawahar Nagar**
**Sriharipuram, Visakhapatnam-11**

**D-5 Eti Narayana Rao, S/o.late.Narasappa**
**Hindu, aged 62 years**
**R/o.13-3-16/1, B.C.Road, Gajuwaka**
**Visakhapatnam-26**

**NOTICE**

Please take notice that the above suit filed by the plaintiff against Defendants for Declaration. The Hon'ble Court was pleased to ordered notice through 'Vijaya Bhanu' Daily News Paper Publication. Hence Defendant- 4 & 5 are here by summoned to appear before the Hon'ble Court in person or through a pleader duly instruct on **08-11-2017 at 10.30 a.m.** if Defendant-4 &5 failed to appear before the Hon'ble Court, the matter will be heard in D-4&5 absence and necessary orders will be pronounced against D-4 & 5

Visakhapatnam — **G.VENKATESWAR, Advocate.**
Dt:16-10-2017

**మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, గాజువాక**

**O.S.No.83/2017**

**బిట్వీన్ :**
**మేడపురెడ్డి శ్రీను ...వాది**
**మరియు**
**మూడి రామిరెడ్డి నాయక్ ...ప్రతివాది**
**To,**
**మూడి రామిరెడ్డి నాయక్,**
**S/o.భీమానాయక్**
**ఛార్జిమేన్ (ఆపరేషన్స్)**
**ఎంప్లాయి. నెం.118064,**
**బ్లాస్ట్ ఫర్నెస్ డిపార్టుమెంటు,**
**స్టీల్‌ప్లాంటు, విశాఖపట్నం ...ప్రతివాది**

**ప్రతివాదికి సమన్లు**

పై నెంబర్ దావాలో వాదిగారు. మీ నుండి బాకీ సొమ్ము రాబట్టుకొనే నిమిత్తం ప్రాంసరీ నోటు దావా దాఖలు చేయగా కోర్టు వారు మీ కెన్నిసార్లు సమన్లు పంపిననూ మీరు అందుకోకపోవడం వలన ఈ పత్రికా ప్రకటన మూలకంగా మీకు సమన్లు జారీ చేసి మీ హాజరు నిమిత్తం **తే.03-11-2017ది** నాటికి వాయిదా వేసియున్నారు. కావున సదరు తేదీ నాడు మీరు స్వయంగా గాని, లేక మీచే నియమించబడిన న్యాయవాది గారి ద్వారా గాని పైన పేర్కొనబడిన కోర్టులో ఉదయం **గం.10.30 ని॥లకు** హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోగలరు. లేనియెడల మీ పరోక్షంలో పై నెంబరు దావా తీర్మానించబడును.

(కోర్టు వారి ఆదేశానుసారం)

**కె.ఎ.లక్ష్మణరావు,**
**న్యాయవాది,**
**D.No.08-6-24(2)**
**పంతులుగారి మేడ,**
**గాజువాక,**
**విశాఖపట్నం-26,**
**Mobile No.9395118132**

**మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**I.A. 543/2014 IN O.S.129/2014**

**బిట్వీన్**
**దబ్బూరి మనోజ్‌కుమార్ ...పిటీషనర్/ప్లెయింటిఫ్**
**అండ్**
**సాలాపు బుల్లి అప్పలనాయుడు వగైరాలు ...రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్**
**టు**
**2వ రెస్పాండెంట్/డిఫెండెంట్**
**సాలాపు రామకృష్ణ S/o. చిన అప్పలనాయుడు, హిందూ, వయసు 57 సం॥లు, ఉద్యోగి, D.No.16-157, శ్రీనివాస్‌నగర్, సింహాచలం, విశాఖ జిల్లా.**

**నోటీసు**

**పై పిటీషన్ యందు పై కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు అందుకోనందున సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం 26-10-2017తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉ10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేక లాయరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నెంబరు I.A తీర్మానించబడును.**

**P.A.నరసింహా**
**B. అప్పారావు**
**అడ్వకేట్స్**
**అనకాపల్లి.**

**మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S.129/2014**

**బిట్వీన్**
**దబ్బూరి మనోజ్‌కుమార్ ...వాది**
**అండ్**
**సాలాపు బుల్లి అప్పలనాయుడు వగైరాలు ...ప్రతివాదులు**

**దావాసమను**

**టు**
**2వ ప్రతివాది**
**సాలాపు రామకృష్ణ S/o. చిన అప్పలనాయుడు, హిందూ, వయసు 57 సం॥లు, ఉద్యోగి, D.No.16-157, శ్రీనివాస్‌నగర్, సింహాచలం, విశాఖ జిల్లా.**

**పై నంబరు దావాలో పై కోర్టువారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను మీరు అందుకోనందున సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం 26-10-2017తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేక లాయరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నంబరు దావా తీర్మానించబడును.**

**P.A.నరసింహా**
**B. అప్పారావు**
**అడ్వకేట్స్**
**అనకాపల్లి.**

**మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**I.A. 611/2016 IN O.S.220/2016**

**బిట్వీన్**
**ఆలం వెంకట ప్రసాద్ ...పిటీషనర్/ప్లెయింటిఫ్**
**అండ్**
**కరణం చిన కనకయ్య మరి ముగ్గురు ...రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్**
**టు**
**4వ రెస్పాండెంట్/డిఫెండెంట్**
**నీటికాయల నర్సింగరావు S/o. అప్పారావు, హిందూ, వయసు 35 సం॥లు, D.No.1-80, శంకరం విలేజ్, అనకాపల్లి మండలం, విశాఖపట్నం జిల్లా.**

**నోటీసు**

**పై పిటీషన్ యందు పై కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు అందుకోనందున సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం 26-10-2017తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉ10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేక లాయరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నెంబరు I.A తీర్మానించబడును.**

**CH.S.S. రామచంద్రరావు**
**అడ్వకేట్,**
**అనకాపల్లి.**

**మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S.220/2016**

**బిట్వీన్**
**ఆలం వెంకట ప్రసాద్ ...వాది**
**అండ్**
**కరణం చిన కనకయ్య మరి ముగ్గురు ...ప్రతివాదులు**

**దావాసమను**

**టు**
**4వ ప్రతివాది**
**నీటికాయల నర్సింగరావు S/o. అప్పారావు, హిందూ, వయసు 35 సం॥లు, D.No.1-80, శంకరం విలేజ్, అనకాపల్లి మండలం, విశాఖపట్నం జిల్లా.**

**పై నంబరు దావాలో పై కోర్టువారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను మీరు అందుకోనందున సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం 26-10-2017తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేక లాయరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు పై నంబరు దావా తీర్మానించబడును.**

**CH.S.S. రామచంద్రరావు**
**అడ్వకేట్,**
**అనకాపల్లి.**

# పట్టణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు మెయిన్ రోడ్డు వెడల్పుకు రంగం సిద్ధం

పెద్దాపురం : పెద్దాపురం పట్టణం అభివృద్ధి,ప్రజల సంక్షేమం కొరకు పట్టణంలోగల వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి వేములవారి సెంటర్ వరకు రోడ్లు వెడల్పుకు రంగం సిద్ధం చేయడం జరిగిందని చైర్మన్ రాజా సూరిబాబురాజు అన్నారు. సోమవారం ఉదయం స్థానిక కన్యకాపరమేశ్వరి దేవస్థాన మండపంలో రొడ్డు వెడల్పుకు సంబంధించిన వ్యాపారస్తులు, నివశించేవారితో స్నేహపూరక సమావేశం రాజా సూరిబాబు రాజు ఆధ్వర్యంలో నిర్వహించ బడినది ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి, వేముల వారి సెంటరు వరకు 35 అడుగులతో రోడ్డు వెడల్పుకు అందరూ తమవంతు సహకారం అందించి పట్టణం అభివృద్ధికి సహకరించాలని కోరారు. అయితే సమావేశంలో పాల్గొన్న కొద్దిమంది తమ భవనాలు నష్టపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎవ్వరికీ నష్టం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. దానితో మెయిన్ రోడ్డు 35 ఆడుగుల రోడ్డు వెడల్పుకు రంగం సిద్ధం అయింది. ఈ సమావేశంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త మట్టే శ్రీనివాసరావు, శ్రీనుబాల. గౌరీపతి శాస్త్రి, కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్, తాళ్ళూరి వీరభద్రం, వేముల రామకృష్ణ, కమీషనర్ శేషాద్రి, టౌన్‌ప్లానింగ్ అధికారి ఎ సుధాకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిపీఆర్ఓ రామ్మోహనరావుకు అభినందనలు



కాకినాడ : సమాచార శాఖలో అంచెలంచెలుగా ఎదిగి కాకినాడ డిపీఆర్ఒగా బాద్యతలు చేపట్టిన కె.రామ్మోహనరావుకు జిల్లా కళాకారుల సంక్షేమ సంఘం మరియు ఎస్ఆర్.ఎల్.జి కళా సమితి ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా సమాచార శాఖ ఉప సంచాలకులు యం.ఫ్రాన్సిస్ సమక్షంలో పూలగుచ్ఛం అందించి అభినంద నలు తెలియజేసారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ ఎదిగినకొద్దీ ఒదగడం రామ్మోహన రావు సొంతమన్నారు. అధికారుల పట్ల విధేయత, విధి నిర్వహణలో నిబద్దత కలిగిన మనిషి రామ్మోహనరావని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో భారత్ మహాన్ పుల్లెల కొండయ్య వ్యవస్థాపక అధ్యక్షుడు డివి. రాఘవులు, ఉపాధ్యక్షులు మద్దుల రామతులసి, ఉపాధ్య క్షురాలు భాస్కర్ల రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శి కాపి శెట్టి సాయిబాబు కన్వీనర్ (రేడియో అండ్ టివి ఆర్టిస్టు) ఎస్.విజయకుమార్ (డేవిడ్) తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ధర్నా




కాకినాడ : ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పెరిగిపోతున్న విద్యార్థుల ఆత్మహత్యలను నిరసిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా చేపట్టారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల్లో రోజురోజుకీ విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకుంటున్నా, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలపై వేసిన నీరజారెడ్డి, చక్రపాణి కమిటీల సూచన లను పక్కనపెట్టి ప్రేమ, కుటుంబ కలహాల వల్ల విద్యార్థులు ఆత్మహత్యతలు చేసుకుంటున్నా రనడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమ న్నారు. ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, సంబంధిత విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని, చక్రపాణి, రాజారెడ్డి కమిటీల సూచనలను పాటించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా కార్పొరేట్ కళాశాలల్లో సౌకర్యాలు పెంచాలని ప్రభుత్వం విధించిన సమయపాలన ఖచ్చితంగా పాటించేలా చూడాలన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితుల కోసం ప్రత్యేక కౌంటరు

కాజులూరు : అగ్రిగోల్డ్ డిపాజిట్‌దారుల వివరాల సేకరణకోసం గొల్లపాలెయం పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటుచేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకూ ఈ నెల 28 వరకు పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కౌంటరు అందుబాటులో ఉంటుందని ఎస్ఐ షేక్ జబీర్ తెలిపారు. బాధితులు అగ్రిగోల్డ్‌లో డిపాజిట్ చేసిన ఒరిజినల్ బాండు, ఒరిజినల్ రసీదులు, ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్‌పాస్ పుస్తకం తీసుకువచ్చి ప్రత్యేక కౌంటర్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. తొలిరోజు మండల గ్రామాల నుంచి 32 మంది అగ్రిగోల్డ్ భాదితులు ప్రత్యేక కౌంటర్‌లో వివరాలు నమోదు చేయించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సిలు గంగరాజు, రమణ, ధనరాజు సిబ్బంది వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపాలెం జంక్షన్‌లో బస్‌షెల్టర్ నిర్మించాలి

కాజులూరు : కాకినాడ - కోటిపల్లి రహదారిలో గొట్టపాలెంలోని కాజులూరు జంక్షన్‌వద్ద బస్ షెల్టర్ నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు. కరప, కాజులూరు మండలాల్లో 20 గ్రామాలకు కూడలైన ఈ సెంటర్‌లో నిత్యం వందల సంఖ్యలో ప్రయాణీకులు ప్రయాణిస్తుంటారు. వీరు బస్సులకోసం నిరీక్షించే సమయంలో ఎండ అయినా, వర్షం వచ్చిన సరైన షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎరుర్కొంటున్నారు. దీనిపై అధికారులు స్పందించి ఈ జంక్షన్‌లో బస్‌షెల్టరు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

# కెఎస్ఈజెడ్ ధర్నా

కాకినాడ : ఆహారభద్రతా దినోత్సవం పురస్కరించుకుని సెజ్ భూములను రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కెఎస్ఈజెడ్ వ్యతిరేకపోరాట కమిటి ఆధ్వర్యంలో రైతులు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ అధ్యక్షులు భావిశెట్టి నారాయణ స్వామి మాట్లాడుతూ 2014 ఏరువాక కార్యక్రమంలో సిఎం చంద్రబాబునాయుడు సెజ్‌లు రద్దు చేసి భూములను తిరిగి రైతులకు ఇస్తామని ఇచ్చిన హామీని నెవవేర్చాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా పంట పొలాలను తీసుకోకుండా అక్రమ భూసేకరణను ఆపాలని, బహుళ పంటలు పండే ఇరిగేషన్ సౌకర్యం కలిగిన భూముల్లో పరిశ్రమలు పెట్టే యోచనను విరమించుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పోరాట సమితి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# నాయిబ్రహ్మణ సంఘం నిరసన

కాకినాడ : తిరుమల తిరుపతి దేవస్థానంలో పని చేస్తున్న 240మంది నాయిబ్రహ్మణ సోదరీమణులను విధుల నుండి తొలగించడాన్ని నిరసిస్తూ కాకినాడ నగర నాయీ బ్రహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కలక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కింతాడ సత్యనారాయణ మాట్లాడుతూ నాయీ బ్రహ్మణ టిటిడీ మహిళా క్షురకులను విధుల నుండి తొలగించడం దారుణమన్నారు. ఏదైనా తప్పు చేస్తే చర్యలు తీసుకోవాలి గానీ, బతుకుదెరువుపై కొట్టడం సరైన విధానం కాదన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా నాయీ బ్రహ్మణులపై జరుగుతున్న దాడుల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బైలపూడి రామకృష్ణ, వీరబాబు, రామారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20 నుంచి మహానారాయణ సేవ

భీమునిపట్నం : భీమిలి మండలం లక్ష్మీపురంలో అయ్యప్ప సేవా పీఠం ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి మహానారాయణ సేవపేరుతో అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అయ్యప్ప సేవాపీఠం నిర్వాహకులు జి తాతినాయుడు చెప్పారు. అక్టోబర్ 20 నుంచి నవంబర్ 29 వరకు 41 రోజులుపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య స్వాములకు ఉచిత అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని ఆయన అన్నారు.

### సత్యదేవుని ఆలయంలో

# ప్రారంభమైన సత్య దీక్షలు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో సత్యదీక్షలు కార్యక్రమం ఘనంగా జరిగింది . సుమారు 27రోజులపాటు ఈ దీక్షా కార్యక్రమం నియమ నిష్టలతో పూర్తిచేసి అనంతరం దీక్ష విరమణ చేస్తారు ...ఆడవాళ్లు కూడ వారి అనుకూలతను బట్టి 15రోజులు ,9 రోజులు సత్యదీక్ష ను ధరించి స్వామి వారి కృపకు పాత్రులు కావలని స్వామి వారి ప్రధాన అర్చకులు కొండవీటి సత్యనారాయణ కోరారు.

# దఫేదార్ ధర్మవరపు శ్రీనివాస్‌ను అరెస్టు చేయాలి...కలెక్టరేట్ వద్ద ధర్నా




కాకినాడ : కాకినాడ కలెక్టరేట్ కార్యాలయంలో దఫేదార్‌గా విధులు నిర్వహిస్తున్న ధర్మవరపు శ్రీనివాస్ తమను మానసికంగాను,ఆర్థికంగా వేధిస్తున్నాడంటూ బిక్కవోలు గ్రామానికిచెందిన శ్రీలం సుబ్బారావు, శ్రీను, బార్గవలు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వృత్తి చేసుకొంటూ గౌరవంగా జీవించే తమను వ్యాపారం చేయండి డబ్బులు(లోన్) ఇప్పిస్తాను అంటూ తమకు శ్రీను మాయమాటలు చెప్పి తమతో అప్పులు చేయించి అసొమ్మంతా శ్రీనివాస్ కాజేసాడన్నారు. దీంతో తమ కుటుంబంలో కలహాలు ప్రారంభమయ్యాయన్నారు. అంతే కాకుండా తమ తల్లిని మాయ మాటలతో వసపరచుకొని తమ నుండి వేరు చేసాడని కన్నీటి పర్యాంతమయ్యారు.

కలెక్టర్ కార్యాలయ ఉద్యోగికావడంతో తన పలుకుబడితో తమ కుటుంబాన్ని వేధిస్తున్నా డన్నారు. తమ కుటుంబాన్ని విడదీసి తమ తల్లిని, తండ్రిని వేరుచేసిన దఫేదార్ శ్రీనివాస్‌ను విధుల నుండి తొలగించి, చట్టపరమైన చర్యలు తీసుకొని తమకుటుంబానికి న్యాయం చేయాలన్నారు. అనంతరం కలెటర్‌కు వినతి పత్రం సమర్పించారు.

# అంగన్‌వాడీ ధర్నా



కాకినాడ : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ ఆధ్వర్యంలో స్థానిక ఐసిడిఎస్ పిడీ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షురాలువీరలక్ష్మి మాట్లాడుతూ బకాయి వేతనాలను, బిల్లులను తక్షణమే చెల్లించాలని, అన్న అమృతహస్తం పథకంలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు.అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల విలీనం ప్రక్రియను విరమించుకోవాలని, పౌష్టి కాహారం పంపిణీకి బదులు నగదు బదిలీ చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలన్నారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కారించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకురాలు బేబిరాణి, కృష్ణకుమారి, ఫాతీమాబిబి, వేలాదిగా అంగన్‌వాడీలు పాల్గొన్నారు

# పిటిఎఫ్ భీమిలి మండల నూతన కార్యవర్గం



భీమునిపట్నం : మండలం ఎపిటిఎఫ్ కార్యవర్గ ఎన్నికలు స్థానిక నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ నందు ఎపిటిఎఫ్ జోనల్ ఇన్‌ఛార్జ్ అధికారి ఎల్. కనకేశ్వరరావు మరియు ఎస్‌పి రవిశంకర్ ఆధ్వర్యంలో జరిగాయి సంఘం గౌరవ అధ్యక్షుడిగా డి దాలయ్యబాబు, అధ్యక్షుడుగా ఇ మహాలక్ష్మీనాయుడు, ప్రధాన కార్యదర్శిగా పక్కి ఉత్తమ్ కుమార్, ఉపాధ్యక్షులుగా కె. సన్యాసినాయుడు, సిహెచ్ తలుపులు, కె. ఇందుమతి, జివిఎల్‌జి గణపతిరావు, కార్యదర్శులుగా జి హేమంత్, ఎల్. గౌరిబాబు, ఆర్. సన్యాసిరావు, వి. కృష్ణారావు, మండల కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

### 010 వేతనాలు మరియు 279 జీఓ రద్దుకై

# ఉద్యమిస్తున్న జివియంసి అఖిలపక్ష సంఘాలు



విశాఖపట్నం : రాష్ట్ర మున్సిపల్ జెఎసి పిలుపులో భాగంగా జివియంసి ఉద్యోగులకు 010వేతనాలు, హెల్త్‌కార్డులు, క్యాడర్ స్ట్రెంత్ పెంపుదల, సిపిఎస్ విధానం రద్దుకోసం, ఎన్ఎంఆర్, టైమ్‌స్కేల్ కార్మికులను రెగ్యులరైజేషన్ మరియు ఉద్యోగులకు, జివియంసికి నష్టదాయకమైన 279జీఓ రద్దు చేయాలని కోరుతూ ఈ రోజు జివియంసి గుర్తింపు యూనియన్ కార్యాలయంలో అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ల సమావేశం జరిగింది. జివియంసి సీనియర్ నాయకులు జి.సుబ్బారావు రాష్ట్ర జెఎసి నిర్ణయాలను వివరించారు. గుర్తింపు యూనియన్ గౌ॥అధ్యక్షులు ఎమ్.ఆనందరావు మాట్లాడుతూ జివియంసి ఉద్యోగుల సమస్యలపై అందరూ కలసి పోరాటానికి నిర్ణయించటం ఆనందదాయకం అన్నారు. విఎమ్‌సి స్టాఫ్& వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వి.వి.వామనరావు మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు మరియు టైమ్‌స్కేల్ కార్మికుల పర్మినెంట్ కోసం ప్రభుత్వాన్ని డిమాండ్ చెయ్యాలన్నారు. జివియంసి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.వెంకటరెడ్డి మాట్లాడుతూ జివియంసి, విజయవాడ కార్పొరేషన్లకు 010 వేతనాలు ప్రభుత్వం చెల్లించకపోవటం ద్వారా వివక్షతను పాటిస్తున్నదని దీనివలన నగరం అభివృద్ధి కుంటుపడుతుందని, 279జీఓ రద్దు మరియు పర్మినెంటు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ఐక్యంగా పోరాడాలని అన్నారు ఈ నెల 28వ తేదీన పర్మినెంటు ఉద్యోగుల సదస్సు ఏర్పాటు చేయటానికి సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఈ సమావేశంలో ఏఐటియుసి నుండి ఎమ్.ఆనందరావు, లంకా భాస్కరరావు, సిఐటియు నుండి పి.వెంకటరెడ్డి, జి.సుబ్బారావు, వై.ఏసురాజు, విఎంసి స్టాఫ్& వర్కర్స్ యూనియన్ నుండి వి.వి.వామనరావు, హెచ్ఎమ్ఎస్ నుండి కె.రమణమూర్తి, టిఎన్‌టియుసి నుండి సోమునాయుడు, వైఎస్ఆర్‌టియు నుండి వెంకటనారాయణ, ఐఎన్‌టియుసి నుండి సిహెచ్.అప్పారావు, సింగ్ పాల్గొన్నారు.

### సత్యదేవుని హుండీ ఆదాయం

## రూ. 1 కోటి 33 లక్షలు

*అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారా యణ స్వామివారి హుండీల లెక్కింపు సోమవారం జరిగింది. అయితే హుండీల ఆదాయం రూ.1,33,46,514లు వచ్చింది. గోల్డ్ 135 గ్రాములు వెండి 950 గ్రాములు యుఎస్ఎ డాలర్లు 139 లభ్యమైనవి. అదేవిధంగా పాత కరెన్సీ 67,000రూ.లు లభమైనవి. ఈ హుండీల లెక్కింపు కార్యక్ర మంలో ఆలయ ఈవో ఈరంకి. జగన్నాధరావు, చైర్మెన్ ఐవి రోహిత్, ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఆలయ సిబ్బంది, వ్రత పురోహితులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.*

# శ్రీ శారదాలయం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



అన్నవరం : తూ.గో.జిల్లా స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు ఉన్న శ్రీ శారదా విద్యాలం విద్యార్థులకు రెండు ప్రతిభా పురస్కార అవార్డులు లభించాయి. ఇటీవల 2016-17వ సంవత్సరంలో శ్రీ శారదా విద్యాలయం విద్యార్థులు పదవ తరగతి పరీక్షలో 10/10 గ్రేడ్ పాయింట్స్ సాధించిన ఉత్తమ ప్రతిభ కనపరచిన స్దానిక శ్రీ శారదాలయం విద్యార్థులు కె. లక్ష్మీ శైలజ మరియు యడ్ల. మౌనికలకు గౌరవ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా ప్రతిభా పుర స్కారాలు అందుకొన్నారు. వీరికి ఇటీవల విజయ వాడలో ఇవ్వడం జరిగిం ది. ప్రతిభా పురస్కారాల వేడుక కార్యక్రమంలో ఈ అవార్డులు ఇవ్వడం జరిగింది. వీరికి గోల్డ్ మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. టాబ్లెట్ మరియు 20,000రూ.లు నగదు తరువాత అందజేస్తానన్నారు.

ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులను కరస్పాండెంట్ మార్నీడి అర్జునరావు, డైరెక్టర్ కృష్ణవర్మ, ప్రిన్సిపల్ బోనగిరి.శ్రీనివాస్, డ్రిల్ మాష్టారు కోళ్ళ సురిబాబు మరియు ఉపాధ్యాయ సిబ్బంది గ్రామస్థులు అభినందించారు.

# ఎన్టీఆర్-త్రివిక్రమ్.. లేటెస్ట్ అప్‌డేట్



జై లవకుశతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్నారు ఎన్టీఆర్. జై.. లవ.. కుశగా మూడు పాత్రల్లో ఆయన అభినయం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ముఖ్యంగా నత్తితో జై పాత్ర పలికిన సంభాషణలు విశేషంగా అలరించాయి. త్వరలో ఆయన మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నారు. ఈ చిత్రానికి యువ సంగీత దర్శకుడు అనిరుధ్ స్వరాలు సమకూర్చనున్నారు. ఈ విషయాన్ని అనిరుధ్ స్వయంగా వెల్లడించారు. సోమవారం అనిరుధ్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన ఇచ్చిన్ ప్రత్యేక ఇంటర్వ్యూ వీడియోను హారిక, హాసిని క్రియేషన్స్ అభిమానులతో పంచుకుంది. ఈ సందర్భంగా అనిరుధ్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్-త్రివిక్రమ్ కాంబినేషన్‌లో తెరకెక్కబోయే చిత్రానికి కూడా తానే స్వరాలు సమకూరుస్తున్నట్లు తెలిపారు. తన పుట్టిన రోజు సందర్భంగా ఈ విషయాన్ని పంచుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.

ప్రస్తుతం త్రివిక్రమ్.. పవన్‌కల్యాణ్ 25వ చిత్రాన్ని తెరకెక్కించే పనిలో ఉన్నారు. జనవరి 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. కీర్తి సురేష్, అను ఇమ్మాన్యుయేల్ కథానాయికలు. హారిక, హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై రాధాకృష్ణ(చినబాబు) నిర్మిస్తున్నారు. అజ్ఞాతవాసి అనే టైటిల్ పరిశీలనలో ఉంది.

## పరిశుబ్రతపై అవగాహన ర్యాలీ

వేపాడ: స్వచ్ఛతే సేవలో భాగంగా వేపాడ జెడ్పీ పాఠశాల సిబ్బంది సోమవారం విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ విజయనగరం అను నినాదంతో తాగునీరు మరియు పారిశుధ్య జాతీయ వారోత్సవాలను పురస్కరించుకొని ఈ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అందరూ చేతులు బాగా కడుక్కోవాలని, పరిసరాల పరిశుబ్రత పాటించాలని, రక్షిత మంచినీరు తాగాలని నినాదించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.జే వర్మ డిప్యూటీ హెచ్‌ఎం డి.కన్నయ్య, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 86 మంది విద్యార్థులకు కరాటె బెల్టు

కొత్తవలస: ఈ మండలం మంగళపాలెం వద్ద గల సెయింట్ ఆన్స్ హైస్కూల్ ఆవరణలో గుజుర్యు ఫెడరేషన్ ఆద్వర్యంలో ఆదివారం రాత్రి జరిగిన కరాటె బెల్టు టెస్టులో 86 మంది విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేసారు. గుజుర్యూ బెల్టు టెస్టుల ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎం.త్రినాథ్‌రావు ఆద్వర్యంలో ఓల్టు టెస్టులు జరిగాయి. ఈ పోటీలలో కొత్తవలస జెడ్‌పిహెచ్ స్కూల్, ఆదర్శ పాఠశాల, సెయింట్ ఆన్స్ పాఠశాల, జీవన్‌జ్యోతి హైస్కూల్, పెందుర్తి లోని శ్రీగురు పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.


## స్వచ్ఛత పట్ల ప్రజలను చైతన్యవంతం చేయండి

- ఇన్‌ఛార్జి జివియంసి కమిషనర్ పి.బసంత్‌కుమార్



విశాఖపట్నం : స్వచ్ఛత పట్ల ప్రజలను చైతన్యవంతం చేయాలని ఇన్‌ఛార్జి జివియంసి కమిషనర్, వుడా వి.సి పి.బసంత్‌కుమార్ పేర్కొన్నారు. జివియంసి పరిధిలోని 25వ వార్డులో సైకిల్‌పై, కాలినడకన పర్యటించి పారిశుధ్యం పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డంపర్‌బిన్లను, డంపర్ బిన్ల క్రింద శుభ్రపరచాలని ఆదేశించారు. తొలుత వార్డు కార్యాలయాన్ని సందర్శించి బయోమెట్రిక్, హాజరు పట్టీలను పరిశీలించారు. త్రాగునీరు కలుషితమవుతోందని, డంపర్‌బిన్ వలన దుర్వాసన వెలువడుతోందని స్థానికులు తెలుపగా వాటిని సందర్శించి పలు సూచనలు చేశారు. త్రాగునీరు కలుషితం గతంలో ఉండేదని ప్రస్తుతం పరిష్కారమైనట్లు స్థానిక మహిళలు తెలిపారు. డంపర్‌బిన్లను పరిశుభ్రం చేయాలని, స్థానికుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్ పారిశుధ్యం నిర్వహణ, సమస్యలు, పరిష్కారాల గురించి ఇన్‌ఛార్జి కమిషనర్‌కు వివరించారు. పర్యటనలో మూడవ జోనల్ కమిషనర్ వి.చక్రధరరావు, ఇ.ఇ కేశవరెడ్డి, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్, ఏసిపి సత్యనారాయణ, డి.ఇ వాటర్ సప్లయ్ సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యరహిత దీపావళి జరుపుకోవాలని మైక్యూర్ ఆసుపత్రి వైద్యుల సూచన



విశాఖపట్నం : ఎంతో ఆనందముగా చీకటిని తొలుతూవెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా మనమందరమూ జరుపుకునే దీపావళి పండుగ అనంతరము సుమారు 5 రోజులవరకు శ్వాసకోశ ఇబ్బందులతో తమ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య ప్రతియేటా పెరుగుతుందని మైక్యూర్ ఆసుపత్రి కన్సల్టెంట్ ఫీజిషన్ డాక్టర్ సబ్బు కిషొర్ ఊపిరితిత్తుల స్పెషలిస్ట్ డాక్టర్ శైలేంద్ర తెలియచేసారు. శ్వాసకోశ ఇబ్బందులు అయినటు వంటి క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజెస్, బ్రోన్కియాల్ ఆస్తమా, సైనుసైటిస్, ఎలర్జిక్ రైనైటిస్, న్యూమోనియా మరియుచర్మముకు సంబంధించిన ఇబ్బందులను తాము ప్రతిసంవత్సరము చూస్తున్నామని అయితే వీరిలో పిల్లలు మరియు వయోవృద్దులు ఎక్కువ శాతం వుంటున్నారని తెలియ చేశారు. ప్రతిఒక్కరూ కాలుష్య రహిత వాతావరణానికి తమ వంతు కృషి చేయాలని అందుకు తగు జాగ్రత్తలు తప్పక పాటించాలని కోరారు. ముఖ్యంగా హృద్రోగులు , కాలేయము , నరాలకు సంబందించినరోగులు మరియు తరచూ ఎదోఒకరకమైన ఎలెర్జితో బాధపడే వ్యక్తులు ఈ దీపావళికి కాల్చే మందుగుండు సామాన్ల నుంచి వచ్చే విషపూరితమైనటువంటి సల్ఫర్ డయాక్సైడ్ , ఆర్సినిక్ , పొటాషియం ,లెడ్, క్యాడ్మియం మొదలగు వాటినుండి దూరంగా ఉండి కాలుష్య రహిత దీపావళి పండుగను ప్రజలందరూ జరుపుకోవాలని ఆసుపత్రి వైద్యులు కోరారు.

# చిత్రభాను

## పాపాలు చేశా.. నరకానికే వెళ్తా.. వర్మ



లక్ష్మీస్ ఎన్టీఆర్ అనే చిత్రంతో సంచలన దర్శకుడు రాంగోపాల్ వర్మ మళ్లీ వార్తల్లోకి ఎక్కాడు. ఎందుకంటే ఆ చిత్రం నటరత్న నందమూరి తారక రామారావు జీవిత చిత్ర కావడం. ఈ సినిమా ప్రారంభం కాకముందే అనేక వివాదాలు చుట్టుముడుతున్నాయి. ఈ నేపథ్యంలో రాంగోపాల్ వర్మ తాజాగా ప్రముఖ దినపత్రికతో మాట్లాడుతూ.. ఎన్టీఆర్ బయోపిక్ గురించి, వ్యక్తిగత, ప్రొఫెషనల్ జీవితం గురించి వెల్లడించారు. అవేమిటంటే.. కాలేజ్ డేస్‌లో నేను అందగాడిని కాదు. ఓ మోస్తారుగా కనిపించే వాడిని. అందుకే అమ్మాయిలు వెంటపడేవారు కాదు. అందంగా తయారవ్వడం వల్ల వర్కవుట్ కాదని డిసైడ్ అయ్యాను. చింపిరి జట్టుతో కనిపించే వాడిని. ఎందుకంటే మేధావి బిల్డప్ ఇవ్వడానికి మాత్రమే. ఇప్పుడు అమ్మాయిలు ఎందుకు వెంటపడుతున్నారంటే.. వాళ్లు నన్ను పిచ్చి ముండాకొడుకు అని ఫిక్స్ అయ్యారు. అమ్మాయిలకు కూడా పిచ్చి ఉంటుంది. అందుకే వాళ్లు నా వెంటపడుతున్నారు.

నా భార్యతో విడాకులు తీసుకొన్న ఏడేళ్ల తర్వాత నా కూతురిని కలిశాను. అప్పుడు నేను నా కూతురితో ఏమన్నాన్నంటే.. నువ్వు నా గురించి ఎంత విన్నావో అంతకన్నా చెడ్డవాడిని నేను. నేను స్వార్థపరుడిని. అసాంఘిక పనులను థియరిటికల్‌గా గౌరవిస్తాను అని చెప్పాను. అర్జున్ రెడ్డి చిత్రం చూసిన తర్వాత పవన్ కల్యాణ్ కంటే విజయ్ దేవరకొండ మంచి నటుడు అనే అభిప్రాయానికి వచ్చాను. అదే విషయాన్ని నేను ట్వీట్ చేశాను. అది ఒక ప్రేక్షకుడిగా నేను ఫీలయ్యాను.

చిరంజీవి ఫ్యామిలీ మీద నాకు ఎలాంటి వ్యతిరేకత లేదు. సెలబ్రిటీలు అన్నప్పుడు ప్రతీ ఒక్కరికి ఓ అభిప్రాయం ఉంటుంది. నా సినిమాలు ఫ్లాప్ అయితే పెద్దగా పట్టించుకొను. సినిమా హిట్ అయితే ఎందుకు హిట్ అయింది అని ఆలోచిస్తాను.

శివ ఎందుకు హిట్ అయింది అనే విషయం ఇప్పటికీ నాకు పెద్ద మిస్టరీ. ఫ్లాప్‌ను నేను లైట్‌గా తీసుకొంటాను. నాకు ప్రపంచంతో సంబంధం లేదు. నా కళ్లతో చూసేదే నాకు ప్రపంచం. నేను దేవుడిని నమ్మను. నేను నాస్తికుడిని. నేను చనిపోయిన తర్వాత జీసస్, అల్లా ఇంకా ఏ దేవుడైనా కనిపిస్తే అప్పుడు ఆలోచిస్తాను. నేను చాలా పాపాలు చేశాననే విషయం నాకు తెలుపు.

అందుకే నేను ఖచ్చితంగా నరకానికి పోతాను అని నమ్ముతాను. ఎన్టీఆర్ బయోపిక్ తీయాలని అనుకొన్నప్పుడు నాకు ఎలాంటి ఆలోచన లేదు. కానీ ఇంటర్నెట్‌లో లక్ష్మీపార్వతి వీడియోలు చూసినప్పుడు ఓ ఆలోచన కలిగింది. అప్పుడే ఈ చిత్రంపై క్లారిటీ వచ్చింది.



విశాఖపట్నం నగరానికి మొదటిసారిగా విచ్చేసిన భారత రక్షణ శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ భారతీయ జనతా పార్టీ నాయకులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా గణబాబు కృషితో పరిష్కార దిశగా వచ్చిన కాంపౌండ్ వాల్ సమస్య గురించి మంత్రికి మాధవ్ మరియు నగర అధ్యక్షుడు ఎం నాగేంద్ర వివరించారు. ఈ సమస్య పరిష్కారంతో రూపుదిద్దుకోనున్న బైపాస్ రోడ్డు వలన ఇందిరా నగర్, లక్ష్మి నగర్, సుసర్ల కాలనీ, మాధవధార, వేపగుంట, సింహాచలం, పెందుర్తి తదితర ప్రాంతాల ప్రజలకు వెసులుబాటు కల్పించటమే కాక జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యను తగ్గిస్తుంది. కావున బైపాస్ రోడ్డు విషయంలో రక్షణ శాఖ తరుపున అనుమతులు వేగవంతం చెయ్యాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ సుబ్బరామిరెడ్డి , బీజేపీ నగర పూర్వ అధ్యక్షులు పీవీ నారాయణరావు, విశాఖ పార్లమెంట్ కన్వీనర్ జి సి నాయుడు , నగర ప్రధాన కార్యదర్శి అప్పలకొండ యాదవ్ , నగర ఉపాధ్యక్షులు కేశవకాంత్ , యువమోర్చ రాష్ట్ర నాయకులు సురేంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ కమిషనర్‌కు 5 ఫిర్యాదులు


విశాఖపట్నం : జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 5 ఫిర్యాదులు అందాయి. చీఫ్ సిటీప్లానర్ విద్యుల్లత డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో రెండవ జోన్‌కు సంబంధించి ఒకటి, మూడవ జోన్‌కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఐదవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఆరవ జోన్‌కు సంబంధించి ఒకటి ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

## ఎంపీ బుట్టా రేణుకపై వైసీపీ వేటు



విజయవాడ: వైసీపీ ఎంపీ బుట్టా రేణుకను సస్పెండ్ చేసినట్లు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ప్రకటించారు. దీంతో పార్టీ నేతలు షాక్‌కు గురయ్యారు. జగన్ నిర్ణయంతో పార్టీలో తీవ్ర చర్చనీయాంశమైంది. సస్పెన్షన్ నిర్ణయంతో మరింత మంది పార్టీ మారే అవకాశం ఉంటుందని పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆమెను సస్పెండ్ చేయడం వలన పార్టీ ఫిరాయింపుల చట్టం కింద చర్యలకు ఫిర్యాదు చేసే అవకాశం కోల్పోతామని పార్టీకి చెందిన ముఖ్యనేతలు భావిస్తున్నారు.

గత కొంతకాలంగా ఎంపీ బుట్టా రేణుక టీడీపీలో చేరుతారంటూ విస్తృత ప్రచారం జరిగింది. వైఎస్ జగన్‌కు చెందిన మీడియాలోనూ బుట్టా రేణుకపై వరుస కథనాలు ప్రచురించారు. పార్టీ అధినేత జగన్ సొంత మీడియాలోనే తనపై కథనాలు రావడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఎంపీ రేణుక.. పార్టీ మారడంపై కార్యకర్తలతో చర్చించారు. ఈ నేపథ్యంలోనే ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ వైసీపీ అధినేత జగన్ నిర్ణయం తీసుకున్నారు.

# గీతంలో ప్రపంచ ఆహార దినోత్సవం




విశాఖపట్నం : ప్రపంచ ఆహార దినోత్సవ సందర్భంగా గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి పిలుపు మేరకు ప్రపంచ ఆహార దినోత్సవాన్ని ప్రత్యేక నినాదం "గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఆహార భద్రతపై పెట్టుబడి, వలసల నివారణ" అనే అంశంపై సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి మాట్లాడుతూ దేశంలో మూడవ వంతు ప్రజలు వ్యవసాయ రంగం దాని అనుబంధ గ్రామీణ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారని అయితే వ్యవసాయరంగంలో వస్తున్న మార్పుల కారణంగా సరియైన ఉపాధి లేక వ్యవసాయ కూలీలు సహితం పట్టణాలకు వలస వస్తున్నారని పేర్కొన్నారు. దీనివల్ల రైతులకు సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయని వ్యవసాయ రంగం కునారిల్లే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పట్టణాలకు వలసలు నివారించాలంటే గ్రామీణ ప్రాంతాలలోనే ప్రజలకు ఉపాధి కల్పించడం జరగాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో యువతకు ఉపాధి పెంచేలా వ్యవసాయ ఆధారిత వృత్తులపై శిక్షణ ఇవ్వడం, స్వయం ఉపాధి మార్గాల వైపు మళ్లించడం చేయాలన్నారు. దీనికి గాను గీతం విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గ్రామీణ యువతకు స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కనకమహాలక్ష్మి మాట్లాడుతూ సమతుల్య ఆహారం ద్వారా ఆరోగ్య జీవనాన్ని ఏ విధంగా గడపవచ్చో వివరించారు. గీతం విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగం అధిపతి డాక్టర్ కాశింభీ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో శిక్షణ ను వివరించారు. గీతం లోని సెంటర్ ఫర్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ కార్యక్రమాలను తెలియజేశారు.

కార్యక్రమంలో భాగంగా గీతం బిఎస్సీ నర్సింగ్ విద్యార్థులు సూక్ష్మ పోషకాలతో వివిధ ఆహార పదార్థాలను తయారు చేసి అతిథులకు అందించారు. అలాగే పోషకాహారం పై లఘు నాటికను ప్రదర్శించారు. నగరంలోని వివిధ కళాశాలల నుంచి హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు గీతం విశ్వవిద్యాలయంలో ఏర్పాటైన కూరగాయల ప్రాసెసింగ్ విభాగాన్ని, జీడి పప్పుల ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించే అవకాశం కల్పించారు.

## ప్రముఖ దర్శకుడు కన్నుమూత.. విషాదంలో చిత్ర పరిశ్రమ!

ముంబై: ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు లేఖ్ టాండన్ కన్నుమూశారు. ఆయన వయస్సు 88 ఏళ్లు. 'ఆమ్రపాలి' వంటి చారిత్రక క్లాసిక్ చిత్రాలను తెరకెక్కించిన లేఖ్ టాండన్ పొవైలోని తన నివాసంలో కుటుంబసభ్యుల సమక్షంలో తుదిశ్వాస విడిచారు. 1929లో లాహోర్‌లో పుట్టిన టాండన్.. బాలీవుడ్ దిగ్గజాలతో గొప్ప సినిమాలను తెరకెక్కించారు. షమ్మీ కపూర్‌తో ప్రొఫెసర్ (1962), ప్రిన్స్ (1969) వంటి సినిమాలు రూపొందించిన ఆయన రాజేంద్రకుమార్, శశికపూర్, హేమామాలిని, షబానా అజ్మీ, రేఖ, రాజేశ్ ఖన్నా వంటి స్టార్లతో సినిమాలు తెరకెక్కించారు.

# మ్యాచ్‌లో అపశృతి.. గోల్‌కీపర్ మృతి




జకార్తా: క్రికెట్‌లో బంతి తగిలి ఆటగాళ్లు చనిపోవడం గురించి మనకి తెలుసు. తాజాగా ఫుట్‌బాల్ మ్యాచ్‌లో ఇలాంటి విషాదమే చోటు చేసుకుంది. సహచర ఆటగాడు బలంగా తాకడంతో గోల్ కీపర్ మృతి చెందాడు. పెర్సెలాఎస్‌పీఎఫ్‌సీ మధ్య ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహించారు. పెర్సెలా జట్టుకు గోల్ కీపర్‌గా 38 ఏళ్ల చోయ్‌రుల్ హుడా బాధ్యతలు నిర్వహించాడు. ఇరు జట్లు హోరాహోరీగా తలపడుతున్నాయి. తొలి అర్ధభాగం ముగియడానికి సమయం ముంచుకొస్తుండటంతో ఎస్‌పీఎఫ్‌సీ ఆటగాళ్లు దూకుడు పెంచారు. 64వ నంబర్ జెర్సీ ధరించిన మిడ్‌ఫీల్డర్ రోమన్ రోడ్రిక్స్ బంతిని గోల్‌గా మలిచేందుకు ప్రయత్నించాడు. రోమన్‌ను అడ్డుకునేందుకు హుడా ముందుకొచ్చాడు. ఈ క్రమంలో హుడా, రోమన్ బలంగా ఢీకొన్నారు.

వెంటనే హుడా అపస్మారకర స్థితిలోకి వెళ్లిపోయాడు. అప్రమత్తమైన సిబ్బంది స్ట్రెచర్‌పై హుడాను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఆస్పత్రి చేరుకున్న కొద్ది క్షణాల్లోనే అతడు తుదిశ్వాస విడిచాడు. ఖశ్వాస తీసుకోవడంలో హుడా ఇబ్బంది పడ్డాడు. అదే సమయంలో హార్ట్ ఎటాక్ కూడా వచ్చింది. దీంతో అతన్ని మేం కాపాడలేక పోయాం అని వైద్యులు తెలిపారు. 1999 నుంచి హుడా పెర్సెలా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

# కోహ్లీనే ఇబ్బంది పెట్టాడు !



దిల్లీ: ఫార్మాట్ ఏదైనా బౌలర్లకు చుక్కలు చూపిస్తూ పరుగులు రాబడతాడు విరాట్ కోహ్లీ. అలాంటి కోహ్లీ పాకిస్థాన్ బౌలర్ మహ్మద్ ఆమీర్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో ఇబ్బంది పడ్డాడట. కోహ్లీనే ఈ విషయం స్వయంగా చెప్పాడు. తాజాగా కోహ్లీ- బాలీవుడ్ సూపర్‌స్టార్ ఆమీర్‌ఖాన్‌తో ఓ ఛానెల్ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కోహ్లీ ఎన్నో విషయాలను అభిమానులతో పంచుకున్నాడు.

ఈ క్రమంలో ఆమీర్.. కోహ్లీని ఇప్పటి వరకు నువ్వు ఎదుర్కొన్న బౌలర్లలో కఠినమైన వారు ఎవరు అని ప్రశ్నించగా.. పాకిస్థాన్‌కు చెందిన మహ్మద్ ఆమీర్ అని బదులిచ్చాడు. ఈ మధ్యకాలంలో ఆమీర్ బౌలింగ్‌ను ఎదుర్కొనేందుకు కొంత ఇబ్బంది పడ్డాను. బౌలింగ్‌లో అతడు చాలా బాగా రాణిస్తున్నాడు. నా కెరీర్‌లో నేను ఎదుర్కొన్న కఠినమైన బౌలర్లలో ఆమీర్ ఒకడు అని బదులిచ్చాడు. ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఆమీర్ బౌలింగ్‌లోనే కోహ్లీ ఔటైన విషయం తెలిసిందే.

2016లో ఆసియా కప్ టోర్నీ సమయంలోనూ ఆమీర్ బౌలింగ్‌పై కోహ్లీ ప్రశంసల వర్షం కురిపించాడు. ఆ తర్వాత టీ20 ప్రపంచకప్ సమయంలో కోహ్లీ తాను సంతకం చేసిన ఓ బ్యాట్‌ను ఆమీర్‌కు కానుకగా అందజేసిన విషయం తెలిసిందే.

## అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి : డీజీపీ



గుంటూరు : శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాల్ని కోల్పోయిన అమరవీరుల త్యాగం వెలకట్టలేనిదని డీజీపీ సాంబశివరావు అన్నారు. అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటు ందని భరోసా ఇచ్చారు. పోలీసు అమర వీరుల వారోత్సవాలను పురస్కరిం చుకుని గుంటూరు జిల్లా ఏటుకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిం చిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఎస్పీలు విజయరావు, వెంకటప్పలనాయుడుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటిన డీజీపీ చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. చదువు పేరుతో పిల్లలపై ఒత్తిడి తేవొద్దని తల్లిదండ్రులు, ఉపాధ్యా యులకు సూచించారు. అమరవీరుల కుటుం బాల పరిస్థితిని క్షేత్రస్థాయిల పరిశీలించి వారి సమస్యలను పరిష్కరిస్తామని డీజీపీ తెలిపారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com